



పర్యాటకం.. దొంగలు దొరికారు





వెలుగులోకి తెచ్చిన.. ఆంధ్రజ్యోతి

'పర్యాటకంలో సైబర్ దొంగలు' శీర్షికన ఈ ఏడాది జనవరిలో ఆంధ్రజ్యోతి కథనం ప్రచురించింది. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలలో కూడా ఈ ముఠా దందా యథేచ్ఛగా సాగుతున్నట్లు వివరించింది. ఆ తర్వాత పోలీసుల విచారణలో వేగం పెరిగింది. వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టిన బాపట్ల పోలీసులు ఎట్టకేలకు సైబర్ నేరగాళ్ల మోసాలకు చెక్‌పెట్టారు.

రాజస్థాన్ ముఠా గుట్టురట్టు చేసిన పోలీసులు

- బ్యాంకు ఖాతాల ఎండ్ యూజర్‌తో ఛేదించిన ఖాకీలు
- ఇద్దర్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తీసుకుని విచారిస్తున్న పోలీసులు
- దర్యాప్తు బృందాలను ప్రత్యేకంగా అభినందించిన ఎస్పీ తుషార్‌డూడీ

పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రదేశాల సందర్శనకు ఎక్కువ మంది ఆసక్తి చూపుతుంటారు. పర్యాటక శాఖ ఇందుకు సంబంధించి ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తుండగా, వీటికి భక్తులు, పర్యాటకుల నుంచి పెద్దఎత్తున ఆదరణ లభిస్తోంది. ఇదే అవకాశంగా కొందరు ఓ ముఠాగా ఏర్పడి ఆన్‌లైన్ మోసాలకు తెరతీశారు. ఆన్‌లైన్‌లో గదులు బుక్ చేసుకోవాలనుకునే వారే లక్ష్యంగా నకిలీ వెబ్‌సైట్లతో ఆకట్టుకుని భక్తులు, పర్యాటకులను దోచేశారు. వివిధ రాష్ట్రాలకు చెందిన వారు ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోకపోవడంతో ఎంతో కాలంగా ఈ ముఠా ఆటలు యథేచ్ఛగా సాగాయి. టీటీడీ తో పాటు శ్రీశైలం, మహారాష్ట్రలోని త్రయంబకేశ్వర్ దేవస్థానాలను కూడా వదలకుండా ఈ ముఠా సైబర్ నేరాలకు పాల్పడింది. సూర్యలంక పర్యా టకులు బాపట్ల పోలీ సులకు ఫిర్యాదు చేయగా.. దేశ వ్యాప్తంగా అనేక పర్యాటక ప్రదేశాల్లో ఈ తరహా సైబర్ మోసాలు వెలుగులోకి వచ్చాయి. 18 రాష్ట్రాల పరిధిలో 127 ఫిర్యాదులు వచ్చినట్లు పోలీసు విచారణలో తేలినా విచారణ మాత్రం బాపట్ల రూరల్ పీఎస్‌లో నమోదైన కేసు ఆధారంగానే జరగడం గమనార్హం.

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

ఏపీటీడీసీ పర్యవేక్షణలో బాపట్ల జిల్లా సూర్యలంక సముద్ర తీరంలో ఉన్న హరిత రిసార్టు పర్యాటకులకు ఆతిథ్యం ఇస్తోంది. ఇక్కడకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారు. దీంతో వెబ్‌సైట్ ద్వారా గదులను పర్యాటకులు బుక్ చేసుకుంటారు. ఈ క్రమంలో హరితా రిసార్టునే పోలిన వెబ్‌సైట్‌లో గదులు బుక్ చేసుకుని మోసపోయిన పర్యాటకులు గతేడాది జూన్ 16న రిసార్ట్ మేనేజర్ అశోక్ దృష్టికి తీసుకువచ్చారు. ఆయన ఫిర్యాదు ఆధారంగా అదే రోజు బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఐటీ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఈ దర్యాప్తు సాగుతుండగానే దేశవ్యాప్తంగా అనేక పర్యాటక ప్రదేశాలలో ఈ తరహా సైబర్ మోసాలు (మిగతా 6వ పేజీలో)

ఆ రోడ్డుపై ప్రయాణం.. ప్రమాదకరం

19 కిలోమీటర్ల దూరం.. రెండున్నర గంటల ప్రయాణం

- రూ.4.4 కోట్లు మంజూరైనా ఏడాదిన్నరగా పనులు చేయని కాంట్రాక్టర్

అమృతలూరు, తెనాలి, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): తెనాలి నుంచి చెరుకుపల్లికి అమృతలూరు మీదగా వెళ్లాలి. దూరం కేవలం 19 కిలోమీటర్లు. కాగా వాహనంపై 30 నిమిషాల లోపు గమ్యస్థానానికి చేరుకోవచ్చు. అయితే ఇక్కడ మాత్రం రెండున్నర గంటలు.. కొంచెం జాగ్రత్తగా వెళ్లే వారికి మూడు గంటలు పడుతుందంటే ఈ రోడ్డు ఎంత అధ్వానంగా ఉందో తెలుసుకోవచ్చు. తెనాలి-కూచిపూడి మధ్య, కూచిపూడి-గోవాడ మధ్య మోకాళ్ల నుంచి నడుము లోతులో గుంతలతో ఈ రోడ్డు ఉంది. రోడ్డు గుంతలు పడిపోవడంతో మొత్తం తవ్వి వదిలేసి 6 నెలలవుతోంది. అప్పటి నుంచి దీనిని పట్టించుకున్న నాథుడేలేడు. దీంతో రాళ్లలేచి, అవి సూదిమొనల్లా తయారై వాహనదారులను ప్రమాదాలకు గురిచేస్తున్నాయి. ద్విచక్ర వాహనంపై వేళ్లేవారు సురక్షితంగా గమ్యం చేరతారన్న నమ్మకం కూడా లేదంటే రోడ్డు పరిస్థితి అర్థంచేసుకోవచ్చు. గోవాడ నుంచి చెరుకుపల్లి మధ్య మాత్రం కొంతవరకు పర్వాలేదనిపించినా, ప్యాచ్ వర్కులు జరగలేదు. మరోపక్క తెనాలి-కూచిపూడి-చందోలు మార్గం కూడా ఇంతే దారుణంగా మారింది. సింగిల్ రోడ్డు కావటం, రోడ్డంతా భారీ గోతులుగా మారిపోవడంతో వాహనాలు బోల్తాపడుతున్న పరిస్థితి కూడా ఉంది. ఆ రోడ్డుపై ప్రయాణం ఒక సాహస యాత్రగా వాహనచోదకులు భావిస్తున్నారు. ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా అంతే సంగతులు అన్నట్లుగా రోడ్డు మారింది. కార్లు, బస్సుల టైర్లకు రాళ్ళ దెబ్బలు తగిలి పంక్చర్ అవడం సర్వసాధారణంగా మారింది. ఇక టైర్ల కింద రాళ్లు పడి అవి తూటాల్లా దూసుకొచ్చి సమీప పొలాల్లో ఉన్న రైతులు గాయపడిన ఘటనలు అనేకం. రూ.4.4 కోట్ల నిధులు మంజూరై ఏడాదిన్న దాటినా కాంట్రాక్టర్ పనులు చేయడంలేదు. పనుల పూర్తికి గడువు ఇక నెల మాత్రమే ఉంది. అంటే సంవత్సరంన్నర చెయ్యని పనులు నెలలో పూర్తిచేస్తారా అనేదికూడా సందిగ్ధమే. ఆర్.అండ్.బీ అధికారులు పట్టించుకోకపోవడంతో ఈమార్గంలో రాకపోకలు సాగించే వాహన చోదకులకు ప్రాణ సంకటంగా మారింది.



తెనాలి-కూచిపూడి రోడ్డుపై భారీ గుంతలు

పర్యవేక్షణా లోపం..

అమృతలూరు ఆర్అండ్‌బీ ఏఈగా రెగ్యులర్ అధికారి లేరు. దీంతో వర్చూరు ఏఈకి అదనపు బాధ్యతలు అప్పగించారని సమాచారం. ఈయన ఈ రెండు మండలాలే కాకుండా ఇంకొల్లు, చీరాల మండలాలకు సంబంధించిన బాధ్యతలు చూడాల్సి ఉంది. దీంతో ఎక్కడా పూర్తి స్థాయి పర్యవేక్షణ లేక, పనులు ఎక్కడికక్కడే ఆగి పోతున్నాయి. అమృతలూరు-గోవాడ మధ్య 8.56 కి.మీటర్ల పొడవునా భారీ గుంతలను పూడ్చేందుకు కూటమి ప్రభుత్వం రూ.86 లక్షలను ఎమ్మెల్యే ఆనంద బాబు తీసుకురాగలిగారు. కానీ వీటితోనూ పనులు వేగవంతం చేయించే పరిస్థితి అధికారుల్లో కొరవడింది. ఇన్‌చార్జి ఏఈ శ్రీకాంత్‌ను వివరణ కోరగా పనులకు కాంట్రాక్టర్ ముందుకు రాలేదని, తమ ఒత్తిడితో ఇటీవల అంగీకారం తెలిపారన్నారు. ప్యాచ్ వర్కులను త్వరలో పూర్తిచేస్తామన్నారు.



- కూచిపూడి-అమృతలూరు రోడ్డు దుస్థితి



మొనలుతేలిన రాళ్లు

ఏడాదిలో 10 లక్షల మందికి ఉపాధి

- సూపర్ సిక్స్ కాదు.. సూపర్ 12 అమలు
- రేపల్లె సభలో మంత్రులు, పార్థసారథి, సత్యప్రసాద్

రేపల్లె, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ఏడాది పాలనలో రాష్ట్రంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రాగా.. పది లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించేలా చేశామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. స్థానిక మార్కెట్‌యార్డులో రేపల్లె, కూచినపూడి మార్కెట్‌యార్డుల పాలకవర్గాల ప్రమాణస్వీకారోత్సవం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జగన్‌రెడ్డి తన హయాంలో 10 లక్షలకోట్లు అప్పు, లక్షల టన్నుల చెత్త తప్ప ఏమీ తీసుకురాలేదన్నారు. రాష్ట్ర ప్రగతిని చూసి ఓర్వలేని జగన్ బ్యాచ్ అప్పులు రాకుండా చేసేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తున్నామని తెలిపారు. సూపర్ సిక్స్‌కాదు.. సూపర్ 12 పథకాలు అమలు చేస్తామన్నారు. అబద్ధాలతో ప్రజలను నమ్మించి 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని 40 ఏళ్ళు వెనక్కి తీసుకు వెళ్లారన్నారు. విజనరీ చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్‌తో రాష్ట్రాన్ని పునర్ నిర్మిస్తున్నామన్నారు. వైసీపీ బ్యాచ్ అమరావతి రాజధానిపై ఇప్పటికీ కారుకూతలు కుస్తుందన్నారు. మహిళలను గౌరవించే సంస్కారం వైసీపీకి లేదన్నారు. కూచినపూడి మార్కెట్‌యార్డులో పక్కా భవనాలు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. రేపల్లె, కూచినపూడి మార్కెట్ యార్డు చైర్మన్లుగా మత్తి అనురాధ, ఓగిబోయిన వెంకట్‌యాదవ్‌తో పాటు డైరెక్టర్లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర్లు, కృష్ణాపశ్చిమడెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీధరరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, అనగాని శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



యార్డు చైర్మన్ల ప్రమాణ స్వీకార సభలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి మంత్రి పార్థసారథి

అట్రాసిటీ కేసులో నిందితుడికి నాలుగేళ్ల జైలు

అద్దంకి, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో మండలంలోని తిమ్మాయపాలేనికి చెందిన అట్లూరి నాగ సత్యనారాయణ (సత్యం)కు నాలుగేళ్ల జైలుశిక్ష, రూ.20 వేల జరిమానా విధిస్తూ ఒంగోలు 7వ అదనపు జిల్లా జడ్జి కోర్టు, స్పెషల్ ట్రైల్ ఎస్సీ, ఎస్టీ కోర్టు న్యాయాధికారి రాజా వెంకటాద్రి శుక్రవారం తీర్పు చెప్పినట్లు అద్దంకి టౌన్ సీఐ సుబ్బరాజు తెలిపారు. ఇందుకు సంబంధించి సీఐ తెలిపిన వివరాలు.. సంతమాగులూరు మండలం తంగేడుమల్లికి చెందిన ఉయ్యాల రాంబాబుకి, అద్దంకికి చెందిన పల్లపు రమాదేవితో 2005లో వివాహం జరిగింది. వారికి ఇద్దరు సంతానం. కాగా మనస్పర్థలతో దంపతులు విడివిడిగా ఉంటున్నారు. రమాదేవి, అద్దంకి మండలం తిమ్మాయపాలేనికి చెందిన అట్లూరి నాగసత్యనారాయణతో సహజీవనం చేస్తూ అద్దంకిలోని మారుతీ వైన్స్ వద్ద బడ్డీకొట్టు పెట్టుకుని జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో రమాదేవి తన పెద్ద కుమారుడ్ని చదివించలేనని రాంబాబు వద్దకు పంపింది. దీంతో రాంబాబు కుమారుడ్ని తీసుకుని అద్దంకిలో రమాదేవి ఉండే బడ్డీ కొట్టు వద్దకు రాగా వారి మధ్య గొడవ జరిగింది. ఈ సమయంలో దుకాణంలో ఉన్న నాగసత్యనారాయణ కల్పించుకుని రమాదేవితో గొడవ పడుతున్న రాంబాబును చాకుతో గాయపరిచాడు. అప్పటి ఎస్ఐ సుబ్బరాజు కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి స్పెషల్ పీపీ ప్రశాంతికుమారి కోర్టులో వాదనలు వినిపించారు. నిందితుడికి శిక్ష పడేలా పనిచేసిన అప్పటి ఎస్ఐ ప్రస్తుతం సీఐగా ఉన్న సుబ్బరాజు, ఏఎస్ఐ సుధీర్‌లను ఎస్పీ తుషార్‌డూడీ అభినందించారు.



బాబు పాలనలో..

ప్రాజెక్టులన్నింటికీ.. జలకళ

● 75 రోజుల్లో వెల్లటూరు అక్విటెక్ పూర్తి ● 35 వేల ఎకరాలకు సాగునీరు ● ప్రారంభోత్సవంలో మంత్రి అనగాని, ఎమ్మెల్యే ఆనందబాబు

6

అన్నదాత సుఖీభవ.. లబ్ధి నేడే


- జిల్లాలో అర్హులైన రైతులు 1,58,300 మంది
- నేడు కొల్లూరులో పథకాన్ని ప్రారంభించనున్న మంత్రి కొలుసు

(బాపట్ల, కొల్లూరు, ఆంధ్రజ్యోతి)

సూపర్ సిక్స్‌లో మరో పథకం అమలుకు కూటమి ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న పీఎం కిసాన్‌తో రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం లింకై ఉంది. దీంతో కేంద్రం శనివారం పీఎం కిసాన్ నిధులు విడుదల చేస్తుండటంతో రాష్ట్ర ప్రభుత్వం కూడా అన్నదాత సుఖీభవ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయున్నట్లు ప్రకటించింది. ఈ క్రమంలో ఖరీఫ్ పెట్టుబడుల కోసం ఎదురు చూస్తున్న వేళ అన్నదాత సుఖీభవ పథకం నిధులను శనివారం వారి ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయనుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 1,58,300 మంది రైతులు ఈ పథకానికి అర్హులుగా వ్యవసాయ శాఖ తేల్చింది. పీఎంకిసాన్ రూ.2వేలు, సుఖీభవ రూ.5 వేలు మొత్తంగా ఒక్కొక్క రైతు ఖాతాలో రూ.7 వేలు జమ చేసేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. అనర్హుల జాబితాలో ఉన్న సుమారు 8,300 నుంచి అభ్యంతరాలు అందగా ఇందులో 3,200 మందిని నిబంధనల ప్రకారం పథకానికి అర్హులుగా అధికారులు తేల్చి తుదిజాబితాలో చేర్చారు. ఈకేవైసీతో పాటు వేలిముద్రలు పడకపోవడం వంటి కారణాలతో పథకానికి అర్హత ఉన్నప్పటికీ 3,800 మంది రైతులకు జాబితాలో చోటు దక్కలేదు.

పండుగ వాతావరణంలో ప్రారంభం..

అన్నదాత సుఖీభవ మొదటి విడత నగదు పంపిణీని గ్రామస్థాయిలో పండుగ వాతావరణంలో నిర్వహించాలని ప్రభుత్వం జిల్లా యంత్రాంగానికి సూచించింది. ప్రజా ప్రతినిధులు, రైతులను ఈ కార్యక్రమంలో భాగస్వాములు చేయాలని ఆదేశించింది. దీంతో జిల్లా స్థాయిలో ఈ కార్యక్రమానికి కొల్లూరులోని ఎంప్లాయిస్ రిక్రియేషన్‌ను వేదికగా చేసి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కొల్లూరులో ఈ పథకాన్ని ఇన్‌చార్జి మంత్రి పార్థసారథి ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంకటమురళి, ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పాల్గొననున్నట్లు టీడీపీ మండల టీడీపీ అధ్యక్షుడు షైనేని మురళీకృష్ణ తెలిపారు.



26 క్రస్ట్ గేట్ల ద్వారా

నీటి విడుదల

పులిచింతలకు 2.32లక్షల క్యూసెక్కులు..

జాతీయ రహదారుల విస్తరణకు

నేడు శంకుస్థాపన

6

పటిష్టంగా రైల్వే భద్రత విభాగం

● అధిక సంఖ్యలో ఆర్‌పీఎఫ్ కేసుల నమోదు ● అదే స్థాయిలో రికవరీలు, జరిమానాలు ● డీఆర్ఎం సుధేష్ణ సేన్

సర్కారు ఎక్స్‌ప్రెస్ ప్రయాణించే

రోజుల మార్పు

మరమ్మతుల్లో.. ఎత్తిపోతలు

అధికారుల నిర్లక్ష్యంతో రైతుల ఆందోళన

చీరాల, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): పేరుకు ఎత్తిపోతల పథకాలు ఉన్నాయి.. అయితే అవి పని చేయక రైతులు సాగునీటి కోసం అల్లాడుతున్నారు. చీరాల నియోజకవర్గంలో సాగు జఠిలంగా మారి రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. పర్యవేక్షణా లోపంతో ఎత్తిపోతల పథకాలు మూలనపడినా అటు అధికారులు, ఇటు పాలకులు పట్టించుకోవడంలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరమ్మతులపై ఇరిగేషన్ అధికారులు చేతులు దులుపుకుంటుండగా పర్యవేక్షణ సాగిస్తున్న ఇరిగేషన్ అనుబంధ సంస్థ ఐడీసీలో అధికారులు, సిబ్బంది కొరత వేధిస్తోంది. తోటవారిపాలెం, గవినివారిపాలెం, అక్కయ్యపాలెం, నాయనిపల్లి ఎత్తిపోతల పథకాలపై ఆధారపడి చీరాల మండలంలో 1500, వేటపాలెంలో 1200 ఎకరాల వరకు ఖరీఫ్‌లో వరి, వేరుశనగ, మొక్కజొన్న పంటలను రైతులు సాగు చేస్తారు. అయితే రెండేళ్లుగా ఆయా పథకాలు మరమ్మతులకు గురై రైతులు అవస్థలు పడుతున్నారు. గవినివారిపాలెం పథకంలో యంత్రాలు పూర్తిగా స్తంభించాయి.



గవినివారిపాలెం ఎత్తిపోతల పథకం యంత్రాలు

సమాధానం చెప్పే వారే లేరు..

ఎత్తిపోతల పథకాల పర్యవేక్షణను నీటిపారుదలశాఖ ఐడీసీ సంస్థకు అప్పగించింది. ఈ క్రమంలో ప్రస్తుతం అందుకు సంబంధించి చీరాల డివిజన్ పరిధిలో రైతులకు సమాధానం చెప్పేందుకు ఏ అధికారి కూడా అందుబాటులో లేరు. డివిజన్‌లో గతంలో ఒక డీఈ, ఒక ఏఈ కొంతమంది కాంట్రాక్టు కార్మికులు ఉండేవారు. అయితే జీత భత్యాలు లేకపోవడంతో వీరిలో అలసత్వం పెరిగింది. పర్యవేక్షణ లోపంతో యంత్రాలు మొరాయిస్తున్నాయి. అధికారులు తమ గోడు పట్టించుకోవాలని రైతులు కోరుతున్నారు.

4న పల్నాడులో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి పర్యటన

నరసరావుపేట టౌన్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఈ నెల 4న సోమవారం పల్నాడు జిల్లాలో పర్యటిస్తారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఏలూరి శశికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నరసరావుపేట పట్టణంలో చాయ్ పే చర్చ, శోభాయాత్ర, కార్యకర్తలతో సమావేశం, పత్రికా మిత్రులతో ఇష్టాగోష్టి, వివిధ వర్గాల, వృత్తుల, మేధావులతో సమావేశం నిర్వహిస్తారని పేర్కొన్నారు.

ఎంఈఓ నియామకంలో..

ఉమ్మడి సర్వీస్ రూల్స్ పాటించాలి


డీఈవోకు వినతి పత్రం అందజేత

గుంటూరు(విద్య) ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): జోన్ 3 (గుంటూరు, ప్రకాశం, నెల్లూరు) పరిధిలో ఎంఈఓల నియామకం లో ఉమ్మడి సర్వీస్ రూల్స్ పాటించాలని ప్రభుత్వ ఉపాధ్యా యులతో పాటు జిల్లా పరిషత్, పంచాయతీరాజ్ ఉపాధ్యా యులను ఎంఈవోలుగా నియమించాలని పీటీఆర్‌టీయూ, ఏపీ యూఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు .ఈ మేరకు శుక్రవారం డీఈఓ సీవీ రేణుకకు వినతి పత్రం అందజేశారు. గుంటూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఎంఈఓ 1 ఖాళీలను ప్రభుత్వ పాఠశాలల్లోని సీనియర్ ఉపాధ్యాయులతో భర్తీ చేయడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు స్పష్టం చేశారు. యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం కృష్ణయ్య, గిరిప్రసాద్, బాలాజీ వెంకట సత్యనారాయణ, పి.పద్మ పాల్గొన్నారు.

పోలీస్ పవర్ లిఫ్టింగ్ క్యాంపు ప్రారంభం


క్యాంపు ప్రారంభంలో..

మంగళగిరి, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది అక్టోబరులో జరుగనున్న ఆలిండియా పోలీస్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు గుంటూరు జిల్లా ఆతిథ్యం ఇవ్వబోతుందని ఏపీ పోలీస్ స్పోర్ట్స్ అధికారి అభిరామ్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర పోలీసు విభాగం ఆధ్వర్యంలో ఈ పోటీలు జరుగుతాయన్నారు. నగరంలోని సంధానీ జిమ్ సెంటర్‌లో పోలీసుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. పోటీలకు రాష్ట్ర పోలీసులను సన్నద్ధం చేసే లక్ష్యంతో ఈ ప్రత్యేక శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీసులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయభాస్కరరావు, కోశాధికారి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సంధాని, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సభ్యుడు ఉదయకిరణ్, పవర్ లిఫ్టింగ్ పోలీసు క్రీడాకారులు పాల్గొన్నారు.

పటిష్టంగా రైల్వే భద్రత విభాగం

● జనవరి- జూలై నేర నివేదిక
● అధిక సంఖ్యలో ఆర్‌పీఎఫ్ కేసుల నమోదు
● అదే స్థాయిలో రికవరీలు, జరిమానాలు
● డీఆర్ఎం సుధేష్ణ సేన్


ఆపరేషన్ యాత్రీ సురక్ష ద్వారా దొంగలను గుర్తించి అరెస్టు చేసిన ఆర్‌పీఎఫ్(ఫైల్)

గుంటూరు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): రైల్వే భద్రత విభాగం ఈ సంవత్సరం జనవరి నుంచి జూలై నెల వరకు వివిధ సెక్షన్ల కింద అధిక సంఖ్యలో కేసులు నమోదు చేసినట్లు డీఆర్ఎం సుధేష్ణ సేన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మిషన్ రైల్ సురక్ష కింద 17 కేసులు నమోదు చేసి.. ఐదుగురు రిసీవర్లతో పాటు.. 33 మంది నేరస్థులను అరెస్టు చేసినట్లు చెప్పారు. చోరీకి గురైన రైల్వే సొత్తు రూ. 1,37,640 రికవరీ చేశామన్నారు. రైల్వే చట్టం కింద 3,353 కేసులు నమోదు చేసి 1,095 మంది నిందితులను దోషులుగా నిర్ధారించిన తర్వాత రూ. 2,59,500 జరిమాన వసూలు చేయడం జరిగిందన్నారు. ఆపరేషన్ ఉప లబ్ధ్ ద్వారా రూ. 183471 విలువ చేసే 86 లైవ్ టిక్కెట్‌లు, రూ. 3,84,027 విలువ గల 223 నంబర్లను ఉపయోగించి బుకింగ్ చేసిన టిక్కెట్లను(రూ.56,7498) స్వాధీనం చేసుకొన్నామన్నారు. 52 వ్యక్తిగత ఐడీలను బ్లాక్ చేశామని తెలిపారు. పొగాకు చట్టం కింద 541 మందిపై కేసులు నమోదు చేసి రూ.54,900 జరిమాన విధించామన్నారు. లిటరింగ్ కేసులు 522 నమోదు చేసి రూ.1,04,400 జరిమాన వసూలు చేయడం జరిగిందన్నారు. మిషన్ యాత్రి సురక్ష కింద 15 దొంగతనాల కేసుల్లో 14 మంది నేరస్థులను జీఆర్‌పీ అరెస్టు చేసిందని, ఇందులో ఆర్‌పీఎఫ్ క్రియాశీలక పాత్ర పోషించి రూ. 17,16,500లు రికవరీ చేశామన్నారు. ఆపరేషన్ ఆహత్ కింద మానవ అక్రమ రవాణని నిరోధించామన్నారు. 11 మంది ఏజంట్లు అక్రమంగా రవాణ చేస్తున్న 19 మంది పిల్లలను తాము రక్షించామని వివరించారు. ఆపరేషన్ సంరక్ష కింద వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌పై రాళ్లతో దాడి చేసిన కేసుల్లో ఇద్దరిని అరెస్టు చేసినట్లు తెలిపారు. అగ్నిమాపక స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 484 మందిని అరెస్టు చేసి కేసులు పెట్టామన్నారు. మిషన్ మహిళ సురక్ష ద్వారా 1340 మెయిల్/ఎక్స్‌ప్రెస్ రైళ్లలో మేరీ సహేలి బృందాలు ఒంటరిగా ప్రయాణించే మహిళ ప్రయాణికులతో సంభాషించడం జరిగిందన్నారు. ఆపరేషన్ నార్కోస్ ద్వారా 21.123 గంజాయి రికవరీ చేశామని వాటి విలువ రూ. 90,200గా ఉందన్నారు. ఆపరేషన్ నన్హే ఫరిస్తే కింద ఇంటి నుంచి పారిపోయి రైళ్లలో ప్రయాణిస్తున్న 83 మంది పిల్లలను రక్షించి చైల్డ్ హెల్ప్‌లైన్ కో-ఆర్డినేటర్‌లకు అప్పగించామన్నారు. ఆపరేషన్ అమానత్ ద్వారా ప్రయాణికులు వదిలిపెట్టిన విలువైన వస్తువులను రికవరీ చేసి అప్పగించామని వాటి విలువ రూ. 23,11,350గా ఉందన్నారు. ఆపరేషన్ సత్రక్ ద్వారా అక్రమంగా రవాణ చేస్తున్న 36 మద్యం బాటిల్స్‌ని పట్టుకొన్నామని తెలిపారు.

ప్రాణ రక్షణపై అవగాహన అవసరం


సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్యులు, ఎమ్మెల్యే మాధవి, భాష్యం రామకృష్ణ

గుంటూరు విద్య ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థులకు హృద్రోగ సమస్యలపై అవగాహన కల్పిం చాల్సిన అవసరం ఉందని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి పేర్కొన్నారు. శుక్రవా రం చంద్రమౌళి నగర్‌లోని భాష్యం మెయిన్ క్యాంపస్‌లో నిర్వహించిన సీపీఆర్ అవగాహన సదస్సులో ఆమె పాల్గొని, మాట్లాడారు. భాష్యం విద్యా సంస్థల సహకారంతో ప్రాజెక్ట్ హార్ట్ ఇండియా ఆధ్వర్యంలో సీపీఆర్‌పై అవగాహన కల్పఇంచడం హర్షణీయమన్నారు. ప్రాజెక్ట్ హార్ట్ ఇండియా ఫౌండర్ అండ్ హానరరీ అడ్వైజర్ డాక్టర్ వేమూరి మూర్తి వీడియో వీడియో సందేశంలో సీపీఆర్‌పై ప్రయోగా త్మకంగా అవగాహన కల్పించారు. గుంటూరు డీఎం అండ్‌హెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మి సీపీఆర్‌పై పూర్తిస్థాయి అవ గాహన కల్పించాలని సూచించారు. జీజీహె చ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల సరేంద్ర కుమార్, విద్యా సంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ చైర్మన్ భాష్యం హనుమంతరావు, మెడక్స్ ప్రిన్సిపల్ హరిబాబు, ప్రాజెక్ట్ హార్ట్ ఇండియా ఏపీ కో-ఆర్డినేటర్ డాక్టర్ కొడాలి లావణ్య పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ అభ్యున్నతికి శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

● కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని


శంకుస్థాపన చేస్తున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, ఎమ్మెల్యే నరేంద్ర కుమార్

పొన్నూరుటౌన్, ఆగస్టు1(ఆంధ్రజ్యోతి): జగన్ వల్ల విధ్వంసానికి గురైన ఆంధ్రప్రదేశ్‌ను తిరిగి గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు పాటుపడుతున్నారని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని మామిళ్లపల్లి గ్రామంలో రూ. 45 లక్షలతో బీసీ సంక్షేమ భవన నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమారుతో కలిసి శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పెమ్మసాని మాట్లాడుతూ ఐదేళ్లుగా జగన్ వల్ల రాష్ట్రం పూర్తిగా భ్రష్టు పట్టిపోయిందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నష్టపోయిన ప్రతి వ్యవస్థను బాగు చేసుకుంటూ ముందుకు సాగుతున్నారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమాన్ని అమలు చేస్తూ.. మరోవైపు అభివృద్ధి కొనసాగిస్తూ కత్తి మీద సాము చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో భావితరాలకు మంచి భవిష్యత్తు ఉండాలని, మంచి ఉద్యోగాలు రావాలని దేశ విదేశాలు తిరిగి కష్టపడి కంపెనీలు తీసుకువచ్చేందుకు మంత్రి లోకేశ్, ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రమిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వాలు నిరంతరం మారుతూ ఉంటే అభివృద్ధి కుంటుపడుతుందని జగన్ ప్రభుత్వం నిరూపించిందన్నారు. ఒకే ప్రభుత్వం పదేళ్లపాటు కొనసాగితే అభివృద్ధి కొనసాగుతుందని ప్రజలు గుర్తించాలన్నారు. తన పరిచయస్తుడు డాక్టర్ సూదన గుంట రాఘవేంద్ర ప్రసాద్, కల్యాణి దంపతులను సంప్రదిస్తే.. సహృదయంతో రూ.4 కోట్లు మాతృభూమి అభివృద్ధికి అందజేసినట్లు చెప్పారు. ఈ నిధులతో మామిళ్ళపల్లి, వడ్లమూడి, నంబూరు గ్రామాల్లో కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ పొన్నూరు ప్రాంతంతో సంబంధం లేకపోయినప్పటికీ సామాజిక బాధ్యతతో నిధులు అందజేసిన ప్రవాసాంధ్రులు డాక్టర్ సూదన గుంట దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు కూడా కుల మతాలకు అతీతంగా ఆలోచించి అభివృద్ధికి సంక్షేమానికి ప్రాధాన్యతను ఇచ్చే కూటమి పార్టీల వైపు నిలవాలని పిలుపునిచ్చారు. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.75 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	106, 114, 125
చికెన్ విత్ స్కిన్(కిలో)	204.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	214.00

సర్కారు ఎక్స్‌ప్రెస్ ప్రయాణించే రోజుల మార్పు

గుంటూరు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): న్యూ గుంటూరు రైల్వేస్టేషన్ మీదుగా రాకపోకలు సాగించే సర్కారు ఎక్స్‌ప్రెస్ వారంలో ప్రయాణించే రోజులను రైల్వే బోర్డు మార్పు చేసింది. 17643 చెంగల్‌పట్టు - కాకినాడ సర్కారు ఎక్స్‌ప్రెస్ ప్రస్తుతం మంగళ, బుధ, శని, ఆదివారాల్లో న్యూ గుంటూరు మీదగా ప్రయాణిస్తోంది. అక్టోబరు నుంచి ఈ రైలు మంగళ, బుధ, శుక్ర, ఆదివారాల్లో న్యూ గుంటూరుకు వస్తుంది. 17656 పుదుచ్చేరి - కాకినాడ ఎక్స్‌ప్రెస్ ప్రస్తుతం సోమ, గురు, శుక్రవారాల్లో న్యూ గుంటూరుకు వస్తుండగా అక్టోబరు 2 నుంచి సోమ, గురు, శనివారాల్లో వస్తుంది. నంబరు. 17644 కాకినాడ - చెంగల్‌పట్టు సర్కారు ఎక్స్‌ప్రెస్ ప్రస్తుతం సోమ, మంగళ, శుక్ర, శనివారాల్లో న్యూ గుంటూరు మీదగా ప్రయాణిస్తుండగా అక్టోబరు 3 నుంచి మంగళ, బుధ, శుక్ర, ఆదివారాల్లో వస్తుంది. నంబరు. 17655 కాకినాడ - పుదుచ్చేరి ఎక్స్‌ప్రెస్ ప్రస్తుతం బుధ, గురు, ఆదివారాల్లో న్యూ గుంటూరు మీదగా వెళ్తోంది. ఈ రైలు అక్టోబరు 4 నుంచి సోమ, గురు, శనివారాల్లో ప్రయాణిస్తుందని రైల్వే బోర్డు తెలిపింది.

కాచీగూడ, రాయగడ ఎక్స్‌ప్రెస్‌లకు ఏసీ త్రీటైర్ బోగీ..

నిత్యం కాచీగూడ, రాయగడకు రాకపోకలు సాగించే ఎక్స్‌ప్రెస్‌లకు అదనంగా ఏసీ త్రీటైర్ బోగీని శాశ్వతంగా జోడిస్తున్నట్లు రైల్వే బోర్డు తెలిపింది. 17251 గుంటూరు - కాచీగూడ ఎక్స్‌ప్రెస్‌కి సెప్టెంబరు 29, 17252 కాచీగూడ - గుంటూరు ఎక్స్‌ప్రెస్‌కు సెప్టెంబరు 30, 17243 గుంటూరు - రాయగడ ఎక్స్‌ప్రెస్‌కు అక్టోబరు 1, 17244 రాయగడ - గుంటూరు ఎక్స్‌ప్రెస్‌కి అక్టోబరు 2 నుంచి ఈ అదనపు ఏసీ త్రీటైర్ బోగీ అందుబాటులోకి వస్తుంది. దీని వల్ల ఈ రైళ్లకు ఏసీ త్రీటైర్ - 3, స్లీపర్ - 12, జనరల్ - 3, బ్రేక్ వ్యాన్-2 బోగీలకు సవరణ జరిగినట్లు అయింది.

పోలీసుల అదుపులో..

హత్య కేసు నిందితులు?

తుళ్లూరు, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు ఓ వ్యక్తిని హత్య చేసిన కేసులో శుక్రవారం తెల్లవారు జామున ముగ్గురు నిందితులను తుళ్లూరు పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది. చేబ్రోలు మండలానికి చెందిన ఓ వ్యక్తి గతంలో వడ్డమాను గ్రామంలో వైసీపీ నేతకు చెందిన బ్రిక్స్ రాయి తయారీ కంపెనీలో పని చేశాడు. అతను ఓ మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించటంతో వివాదం నెలకొనడంతో.. అతనిని వైసీపీకి చెందిన కొంత మంది కొట్టారు. దీంతో అతను మృతి చెందాడు. పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండడంతో మద్యం ఎక్కువ తాగి మృతి చెందాడని నమ్మించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక. ఆ కేసును రి ఓపెన్ చేసి, హత్య జరిగినట్లు పక్కా ఆధారాలను పోలీసులు సేకరించారు. నిందితులను అదుపులోకి తీసుకున్నారు. కేసు దర్యాప్తులో ఉండటంతో ఏం జరిగిందనేది.. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

35,181 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు శుక్రవారం 32,350 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 35,181 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 4,211 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఆర్మూరు	9600	11000
334	9500	13500	**ఏసీ కామన్ వెరైటీ**		
నెంబరు. 5	10000	13300	334	9500	12700
273	---	----	నెంబరు. 5	10000	13400
341	10000	14000	273	---	----
4884	----	----	341	10000	14800
సూపర్ 10	---	----	4884	---	-----
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			**ఏసీ స్పెషల్ వెరైటీ**		
తేజ	10000	14100	తేజ	10000	13800
షార్క్-1	-----	----	బ్యాడిగి	10000	12200
బ్యాడిగి	10000	12800	దేవనూరు డీలక్స్	10000	12500
దేవనూరు డీలక్స్	10000	12500	తాలుకాయలు	4500	7200

జాతీయ రహదారుల విస్తరణకు..

నేడు శంకుస్థాపన

● వర్చువల్‌గా శిలాఫలకాన్ని అవిష్కరించనున్న కేంద్ర మంతి నితిన్ గడ్కరి, సీఎం చంద్రబాబు

నరసరావుపేట, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో రెండు కీలక రహదారుల నిర్మాణానికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం శంకస్థాపన చేయనున్నారు. వర్చువల్‌గా శిలాఫలకాలను అవిష్కరిస్తారు. ఇందుకు సంబంధించిన కేంద్ర రోడ్డు, రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. చీరాల వాడరేవు చల్లగుండ్ల అడ్డరోడ్డు వరకు ఉన్న రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించనున్నారు. ఫస్ట్ పేజ్‌లో చిలకలూరిపేట - చీరాల మధ్య పనులు వేగవంతంగా జరగుతున్నాయి. రెండో పేజ్‌లో చిలకలూరిపేట నుంచి చల్లగుండ్ల అడ్డరోడ్డు వరకు రహదారిని విస్తరించనున్నారు. ఇందుకు రూ 787 కోట్లు వెచ్చిస్తున్నారు. ఇందుకు సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తయింది. ఈ పనులకు నితిన్ గడ్కరి, సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేయనున్నారు. ఈ రహదారి నిర్మాణానికి సబంధించి చిలకలూరిపేట నుంచి ఇర్లపాడు, రావిపాడు నుంచి అడ్డరోడ్డు వరకు భూ సేకరణ దాదాపు పూర్తికావచ్చింది. ఒక్క నరసరావుపేట బైపాస్ నిర్మాణానికే భూ సేకరణ వివాదాస్పదంగా మారడంతో ప్రక్రియ నిలిచిపోయింది. 38 కిలోమీటర్ల పోడవున నాలుగు వరుసలుగా రహదారిని నిర్మించనున్నారు.

రూ.54 కోట్లతో రెంటచింతల రహదారి అభివృద్ధి

మాచర్ల దాచేపల్లి జాతీయ రహదారి 167ఏడీని వివిధ ప్రాంతాల్లో విస్తరణ రూ.54 కోట్ల వ్యయంతో చేపట్టనున్నారు. ఈ పనుల శిలాఫలకాన్ని కూడా వర్చువల్‌గా కేంద్ర మంత్రి, సీఎం ఆవిష్కరిస్తారు. మాచర్ల, రెంటచింతల, గురజాల ప్రాంతాల్లో బైపాస్‌ను అభివృద్ధి చేయనున్నారు. ఈ రెండు రహదారుల విస్తరణతో రవాణా సౌకర్యం మరింతగా మెరుగుపడనుంది.


చిలకలూరిపేట, పర్చూరు మధ్య జరుగుతున్న రహదారి విస్తరణ పనులు

నిబద్ధతతో.. అన్నదాత సుఖీభవ

● టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్


కొమ్మాలపాటి శ్రీధర్

నరసరావుపేట టౌన్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): అన్నదాత సుఖీభవ పథకంతో కూటమి ప్రభుత్వం రైతులకు ఆర్థిక చేయూతనందిస్తూ, నిబద్ధతతో పనిచేస్తోందని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రైతు కుటుంబానికి కేంద్ర సాయంతో కలిపి ఏడాదికి రూ.20 వేలు అందజేస్తోందన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 46,85,838 రైతు కుటుంబాలు లబ్ధి పొందుతాయని తెలిపారు. ఈ పథకం ద్వారా రైతులకు పెట్టుబడి సాయం అందించడం జరుగుతుందన్నారు. హామీ మేరకు పథకాన్ని అమలు చేస్తూ.. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని వర్గాల అభివృద్ధి దిశగా దూసుకుపోతోందని తెలిపారు.

జలాశయంలో మత్స్యకారుడి కోసం గాలింపు


దోనె ధనరాజు (ఫైల్)


విజయపురిసౌత్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): మాచర్ల మండలం అనుపు కృష్ణా జలాశయంలో మత్స్యకారుడు గల్లంతైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయపురిసౌత్‌కు చెందిన దోనె ధనరాజు (40) రెండు రోజుల క్రితం అనుపు కృష్ణా జలాశయంలో చేపల వేటకు వెళ్లి తిరిగి రాలేదు. దీనిపై ధనరాజు సోదరుడు సన్నాసిరావు స్థానిక పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. శుక్రవారం ఎస్ఐ అశోక్ ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బందితో కలిసి జలాశయంలో గాలింపు చేపట్టారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు శ్రీశైలం నుంచి భారీగా వరద నీరు వస్తుండడంతో అధికారులకు గాలింపు సవాల్‌గా మారింది.

కొడుక్కి తెలియకుండా..

తల్లి ఆస్తికే ఎసరు

● తప్పుడు ధ్రువపత్రాలతో అక్రమ రిజిస్ట్రేషన్ ● ఏడుగురిపై కేసు నమోదు, అరెస్ట్ ● నిందితులకు 15 రోజుల రిమాండ్

యడ్లపాడు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : యడ్లపాడు మండలం సొలస గ్రామంలో నకిలీ ధ్రువ పత్రాలతో అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఏడుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులను చిలకలూరిపేట అడిషనల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎదుట హాజరుపరచగా వారికి 15 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించారు. వివరాల మేరకు.. సొలస గ్రామానికి చెందిన మల్లా వెంకటేష్ తల్లి మల్లా పోలమ్మ 2014 డిసెంబరులో మృతి చెందింది. అయితే ఆమె 2015 మార్చిలో తన పేరిట ఉన్న 0.76 సెంట్లు పొలం విక్రయించినట్లుగా నకిలీ పత్రాలు సృష్టించారు. ఈ విషయం తెలుసుకున్న ఆమె కుమారుడు వెంకటేష్ ఈ ఏడాది మే 8న యడ్లపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులకు విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయి. నకిలీ వేలిముద్రలతో విక్రయ అగ్రిమెంట్లు సృష్టించడంతోపాటు అవే డాక్యుమెంట్లతో కోర్టులో దావావేసి ఇంజక్షన్ ఆర్డర్ తీసుకున్నట్లు విచారణలో తేలింది. ఇందుకు సంబంధించి గ్రామానికే చెందిన సోదరులు మల్లా పోలయ్య, మల్లా కోటయ్య, మల్లా కృష్ణ, మల్లా ఏడుకొండలు, మల్లా శ్రీను, మల్లా రమేష్, మల్లా నాంచారయ్యను అదుపులోకి తీసుకున్న పోలీసులు గురువారం చిలకలూరిపేట అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎదుట హాజరుపరిచారు. విచారించిన న్యాయమూర్తి నిందితులకు 15 రోజుల పాటు జ్యూడిషియల్ కష్టడీ విధిస్తూ తీర్పు వెలువరించారు.


సాగర్ 26 క్రస్ట్‌గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

సాగర్ ప్రాజెక్ట్.. 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల

విజయపురిసౌత్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు శ్రీశైలం నుంచి 2,57,342 క్యూసెక్కుల భారీ వరద చేరుతోంది. దీంతో శుక్రవారం ప్రాజెక్ట్ అధికారులు 26 క్రస్ట్ గేట్లను తెరిచి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రాజెక్ట్ 24 క్రస్ట్‌గేట్లను 5 అడుగుల మేర, 2 క్రస్ట్ గేట్లను 10 అడుగుల మేర ఎత్తి 2,09,966 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 28,988, కుడి కాలువ ద్వారా 8,604, ఎడమ కాలువ ద్వారా 7,684, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1,800 , ఎల్ఎల్‌సీ ద్వారా 300, మొత్తం ఔట్‌ఫ్లో 2,57,342 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 585.20 అడుగులు ఉంది. ఇది.. 298.01 టీఎంసీలకు సమానం.

పులిచింతలకు 2.32లక్షల క్యూసెక్కులు..

రెంటచింతల, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): సత్రశాల నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టు నుంచి 14 రేడియల్ క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని పులిచింతలకు విడుదల చేస్తున్నట్లు ఎస్ఈ కె.వెంకటరమణ, ఈఈ సుబ్రహ్మణ్యం తెలిపారు. ప్రాజెక్టుకున్న 20 గేట్లకు గాను 7 గేట్లను 3.5 మీటర్లు, మరో 7 గేట్లను 3 మీటర్ల మేర ఎత్తి 2.32 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నామన్నారు. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 75.50(7.080 టీఎంసీలు) మీటర్లు కాగా ప్రస్తుతం 74.42(6.36 టీఎంసీలు) మీటర్లు అంటే 244.2 అడుగల నీరు ఉందన్నారు. విద్యుదుత్పత్తిని పూర్తిగా నిలిపి వేశామన్నారు. ఎగువన నాగార్జునసాగర్ నుంచి వచ్చిన నీటిని వచ్చినట్లు విడుదల చేస్తున్నామన్నారు.

పులిచింతలలో 40.44 టీఎంసీలు..

అచ్చంపేట, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : పులిచింతలలో శుక్రవారం 40.44 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి 2,12,271 క్యూసెక్కులు చేరుతోంది. ప్రాజెక్టు వద్ద పవర్ జనరేషన్ ద్వారా 16,600, ఎనిమిది గేట్లు ద్వారా 1,88,278, లీకుల ద్వారా 400, మొత్తం 2,05,278 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల అవుతోంది.

బాపట్ల వార్తలు

• బాపట్ల • వేమూరు • రేపల్లె

రైల్వేమంత్రికి వినతిపత్రం అందజేసిన ఎంపీ తెన్నేటి



కేంద్ర రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్

బాపట్ల, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : లోకసభ ప్యానల్ స్పీకర్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ శుక్రవారం రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. సికింద్రాబాద్ నుంచి తిరుపతి, విజయవాడ నుంచి బెంగుళూరు వెళ్ళే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ళు బాపట్ల, చీరాల రైల్వేస్టేషన్‌లలో ఆగేలా చేయాలని వినతిపత్రాన్ని సమర్పించారు. కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని హామీనివ్వటం జరిగిందని ఎంపీ తెలిపారు.

అగ్ని బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

పిట్టలవానిపాలెం, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పిట్టువారిపాలెం గ్రామానికి చెందిన బాలకోటిరెడ్డి, పిట్టు శివనాగిరెడ్డిలకు సంబంధించిన రెండు పూరిళ్ళు దగ్ధమైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ శుక్రవారం వారిని పరామర్శించారు. స్థానిక, మండల కూటమి నాయకులతో కలిసి వేగేశన ఫౌండేషన్ ద్వారా ఒక్కొక్క కుటుంబానికి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు అదేవిధంగా. పిట్టువారిపాలెం గ్రామానికి చెందిన ఏట్రి బోస్‌రెడ్డి అగ్ని బాధిత కుటుంబాలకు రూ.25వేలు ఒక్కొక్క కుటుంబానికి అందజేశారు.



అగ్నిబాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందజేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ, కూటమి నాయకులు

బీజేపీ ఆధ్వర్యంలో ఏపీ అభివృద్ధి

● మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్

బాపట్ల, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందని, అధిక నిధులు కేటాయించి రాష్ట్రానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. స్థానిక భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ నేతృత్వంలో జరుగుతున్న సారథ్యం కార్యక్రమంపై ఆయన వివరించారు. అన్నం సతీష్ మాట్లాడుతూ యువ నాయకుడు మాధవ్ నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందటంతోపాటు నూతన ఉత్తేజానికి నిదర్శనంగా పనిచేస్తున్నారన్నారు. సారథ్యం కార్యక్రమంలో భాగంగా ఈనెల 6న రాష్ట్ర అధ్యక్షుడు బాపట్లకు వస్తున్నారని, దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికుల కుటుంబాలను, ప్రముఖుల కుటుంబాలను పరామరిస్తారని తెలిపారు. పెద్దఎత్తున జరిగే ఈ కార్యక్రమానికి జిల్లాల్లో ఉన్న భారతీయ జనతాపార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ప్రతిఒక్కరికి సముచిత స్థానం కలగాలంటే అది భారతీయజనతాపార్టీతోనే సాధ్యమని ప్రతి ఒక్కరు బీజేపీలో చేరాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బంగారుబాబు, సునీల్, యార్లగడ్డ లక్ష్మీ నారాయణ, కొత్రా రామకృష్ణ, జగన్నాధశాస్త్రి, కర్రగడ్డ శ్రీనివాసరావు, మణియాదవ్, కృష్ణ చైతన్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్

అగ్రకులాల వారు వేధిస్తున్నారని రాష్ట్ర ఎస్టీ కమిషనర్‌కు ఫిర్యాదు



రాష్ట్ర ఎస్టీ కమిషనర్‌కు ఫిర్యాదు అందజేస్తున్న నంబూరు నాగబాబు కుటుంబం

బాపట్ల, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : అగ్ర కులాలకు చెందిన వారు తనను, తన కుటుంబాన్ని వేధిస్తున్నారంటూ రేపల్లె మండలం రాజుల చెరువు గ్రామానికి చెందిన నంబూరు నాగబాబు కుటుంబ సభ్యులు శుక్రవారం యానాది మహానాడు ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్టీ కమిషనర్‌కు ఫిర్యాదు అందజేశారు. బాధితుడు నాగబాబు మాట్లాడుతూ బయట ఊరి నుంచి గిరిజన కుటుంబాలను ఊరిలోకి తీసుకొచ్చాననే నెపంతో అగ్ర కులానికి చెందినవారు తనను, తన కుటుంబాన్ని అసభ్యంగా దూషిస్తూ దాడులకు పాల్పడుతున్నారన్నారు. ఈ విషయంపై జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో కూడా ఫిర్యాదు ఇవ్వటం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో యానాది మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు, నెల్లూరు జిల్లా అధ్యక్షుడు చౌటూరు శ్రీనయ్య పాల్గొన్నారు.

7న విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల 'ఛలో విజయవాడ'

బాపట్ల, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 7వ తేదీన ఛలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు యునైటెడ్ ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎంసీహెచ్ వీరాంజనేయులు అన్నారు. ప్రజా సంఘాల జిల్లా కార్యాలయంలో శుక్రవారం జరిగిన యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు ఇవ్వాలన్నారు. విజయవాడలో విద్యుత్ సౌధా దగ్గర జరిగే ధర్నాలో పెద్ద ఎత్తున జిల్లాలోని కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ మజుందార్, ఎలక్ట్రిసిటి యూనియన్ నాయకులు ఎస్.శ్రీనివాసరావు, పి.సాంబశివరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

స్వమిత్ర సర్వేకు ప్రజలు సహకరించాలి : ఎంపీడీవో



సభలో మాట్లాడుతున్న బాపట్ల ఎంపీడీవో బి.బాబురావు

బాపట్ల రూరల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : స్వమిత్ర సర్వేతో కచ్చితమైన ఆస్తి రికార్డులు పొందుట ద్వారా హద్దులపై ఇరుగుపొరుగులతో తగాదాలు తగ్గి సదరు ప్రాపర్టీ కార్డుల ద్వారా బ్యాంక్ లోన్‌లతో ఆర్థిక స్వయం సమృద్ధి పొందవచ్చునని బాపట్ల ఎంపీడీవో బి.బాబురావు అన్నారు. బాపట్ల మండలం పడమర బాపట్ల, కంకటపాలెం గ్రామాల సచివాలయాలలో శుక్రవారం స్వమిత్ర గ్రామసభలను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బాపట్ల మండలంలోని 16 గ్రామపంచాయతీలలో స్వమిత్ర సర్వే టీమ్‌లను నియమించారన్నారు. ఆగస్టు 2వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఫీల్డ్ సర్వే నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో జి.రామకృష్ణ, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పట్టణంలో విజుబుల్ పోలీసింగ్ కవాతు

బాపట్ల, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ప్రజల్లో చట్టంపై మరింత విశ్వాసం పెంచేలా బాపట్ల టౌన్ సీఐ రాంబాబు పట్టణంలో ట్రాఫిక్ క్లియర్ చేస్తూ విజుబుల్ పోలీసింగ్ కవాతును శుక్రవారం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ పట్టణంలో వాహనాలను పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే నిలుపుదల చేయాలని ట్రాఫిక్ అంతరాయం కలిగించరాదని తెలిపారు.

నేడు 'అన్నదాత సుఖీభవ' కార్యక్రమం

రేపల్లె, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని రెవెన్యూశాఖామంత్రి అనగానిసత్యప్రసాద్ శనివారం ప్రారంభించనున్నట్లు రాష్ట్రటీడీపీ కార్యదర్శి గూడపాటిశ్రీనివాసరావు తెలిపారు. మార్కెట్ యార్డు ఆవరణలో ఉదయం 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని రైతులు, కూటమి నాయకులు పాల్గొనాలని కోరారు.



కోడిపర్రులో పింఛన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందబాబు



బాపట్లలో వితంతు పెన్షన్‌లను అందజేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ

ప్రజాహిత కూటమి పాలనను ఆశీర్వదించండి

● ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజాహిత కూటమి పాలనను ప్రజలు మంచి మనసుతో ఆశీర్వదించాలని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు కోరారు. మండలంలోని కోడిపర్రు, వేమూరు గ్రామాలలో శుక్రవారం ఈవోపీఆర్డీ, ఇన్‌చార్జి ఎంపీడీవో శేఖర్ అధ్యక్షతన కొత్తగా మంజూరైన స్పౌజ్ పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాట నిలబెట్టుకునే వ్యక్తి చంద్రబాబు నాయుడు అని, శనివారం 48 లక్షల మంది రైతుల ఖాతాలకు అన్నదాత సుఖీభవ పథకం మొదటి విడతగా ఒక్కొక్కరికి రూ.7 వేలు జమ చేయడం జరుగుతుందన్నారు. కోడిపర్రులో మురుగు కాల్వల నిర్మాణంతో పాటు ఇతరత్రా అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపుకై సహకరిస్తానని హామీ ఇచ్చారు. టీడీపీ అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ గొట్టిపాటి పూర్ణకుమారి, కమిటీ చైర్మన్ దండే వెంకటసుబ్బారావు, యార్డు వైస్ చైర్మన్ అమ్మిశెట్టి కిషోర్‌కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నందూరి శశికుమార్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వేల్పుల రవి, ఎస్సీ సెల్ నాయకులు సుధాకర్, శ్యాంప్రసాద్, కిషోర్, పసి, రాఘవరావు, శివకృష్ణ, తహసీల్దార్ సుశీల, ఏపీఎం శోభన్, సచివాలయాల సిబ్బంది, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

పింఛన్ సొమ్ముతో వితంతు మహిళలకు భరోసా

భట్టిప్రోలు (కొల్లూరు), ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : పింఛన్ సొమ్ముతో వితంతు మహిళలకు కూటమి ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. శుక్రవారం భట్టిప్రోలులోని టీడీపీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో నూతనంగా మంజూరైన వితంతు పింఛన్లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ, గత వైసీపీ పాలకులు రూ.3 వేలు చేస్తామన్న పింఛన్‌ను దఫాల వారీగా పెంచుకుంటూ ప్రజలను మోసం చేశారని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రూ.4 వేలుతో పాటు ఎన్నికలకు ముందు మూడు నెలల పింఛన్‌ను కూడా కలిపి రూ.7 వేలు అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య, ఏఎంసీ చైర్మన్ గొట్టిపాటి పూర్ణకుమారి, మండల ప్రత్యేక అధికారి వేణుగోపాలరావు, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీఈవో ఎస్.వెంకటరమణ, పార్టీ నాయకులు జయశీలరావు, డొక్కు శ్రీనివాసరావు, బసవపున్నయ్యపాల్గొన్నారు.

మండల పరిధిలోని వెల్లటూరులో నూతనంగా మంజూరైన పింఛన్లను మండల పార్టీ అధ్యక్షుడు వాకా శేషుబాబు, క్లష్టర్ చైర్మన్ మోటూరి పుణ్యశ్రీనివాసకుమార్, సర్పంచ్ బొజ్జా రవి లబ్ధిదారులకు పింఛన్ సొమ్మును అందజేశారు. ఈ కార్యక్రమంలో కొల్లి రాజశేఖర్, పమిడిముక్కల సాంబశివరావు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా కూటమి ప్రభుత్వం : వేగేశన

బాపట్ల రూరల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : పేద కుటుంబాలకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. బాపట్ల మండలం కొండుభొట్లవారిపాలెం గ్రామంలో నూతనంగా మంజూరైన వితంతువు పెన్షన్‌లను శుక్రవారం లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమౌతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో బాపుడా చైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు, బాపట్ల తహసీల్దార్ సలీమా, ఎంపీడీవో బాబురావు, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త నామన వెంకటశివన్నారాయణ, బాపట్ల మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, గ్రామపార్టీ అధ్యక్షుడు వీరకొండలు, జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్, టీడీపీ నాయకులు పల్లం సరోజనీ, ఉమ్మారెడ్డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

టీచర్స్ కాలనీలో...

బాపట్ల, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల హామీలలో ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పెన్షన్‌ను ఒక్కసారిగా లబ్ధిదారులకు అందజేయటం జరిగిందని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. పట్టణంలోని 11వ వార్డు టీచర్స్ కాలనీలో నూతన వితంతు పెన్షన్‌లను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి, బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

పడమర బాపట్ల పంచాయతీ పరిధిలో...

బాపట్లరూరల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, మార్కెట్ యార్డు చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు బాపట్ల మండలం పడమర బాపట్ల పంచాయతీ పరిధిలో నూతనంగా మంజూరైన వితంతు పెన్షన్‌లను లబ్ధిదారులకు టీడీపీ గ్రామ అధ్యక్షుడు సమ్మెట మల్లికార్జునరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో జి.రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రవికృష్ణ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అప్పికట్లలో...

బాపట్లరూరల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల మండలం అప్పికట్ల గ్రామంలో శుక్రవారం పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించి లబ్ధిదారులకు సీనియర్ టీడీపీ నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జి ఇనగంటి గాంధీ అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు అమర్‌నాథ్, డీసీ చైర్మన్ ఇనగంటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పిట్టువారిపాలెంలో...

పిట్టలవానిపాలెం, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పిట్టువారిపాలెం గ్రామంలో నూతనంగా మంజూరైన ఐదు వితంతు పెన్షన్‌లను ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు ఎండీ అఫ్జల్, బాపట్ల జనసేన పార్టీనాయకులు విన్నకోట సురేష్, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి పిట్టు సాయిబాబారెడ్డి, టీడీపీ గ్రామ అధ్యక్షుడు పిట్టు శివాజిరెడ్డి, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

భవనంవారిపాలెం గ్రామ సచివాలయంలో గ్రామ సర్పంచ్ మోదుగుల శివనాగేశ్వరి, మండలపరిషత్ ఉపాధ్యక్షురాలు దొంతిరెడ్డి సింధు పెన్షన్‌లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి మోదుగుల శంకర్‌రెడ్డి, సచివాలయ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని మంతెనవారిపాలెం గ్రామంలో గ్రామసర్పంచ్ లక్కంరాజు ఆదిలక్ష్మీ వెంకటపతిరాజు ఆధ్వర్యంలో పెన్షన్‌దారులకు నూతన పెన్షన్‌లను పంపిణీ చేశారు. చందోలు గ్రామంలో బాపట్ల పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షుడు మహ్మద్ ఖాశీం, బాపట్ల పార్లమెంట్ టీడీపీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ జునేద్, టీడీపీ మండల అధ్యక్షుడు ఎండి అఫ్జల్, చందోలు-2 నీటి సంఘం అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్, గ్రామ టీడీపీ అధ్యక్షుడు మహ్మద్ రజాక్, గ్రామపంచాయతీ కార్యదర్శి బి.సుజాత, సచివాలయ ఉద్యోగులు, టీడీపీ నాయకులు వేర్వేరుగా పెన్షన్‌లు పంపిణీ చేశారు.

నల్లమోతువారిపాలెం, ఎత్రావారిపాలెంలో...

కర్లపాలెం, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : కర్లపాలెం మండల నల్లమోతువారిపాలెం గ్రామంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ఆధ్వర్యంలో శుక్రవారం కూటమినాయకులు నూతనంగా మంజూరైన వితంతు పెన్షన్‌లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, యూనిట్ ఇన్‌చార్జి మాడా శ్రీనివాసరావు, పార్టీ అధ్యక్షులు మునిపల్లె చిన్న, నర్రావుల పున్నయ్య, మర్రి భావన్నారాయణ, గరిగంటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎత్రావారిపాలెంలో జిల్లా పంచాయతీరాజ్ అధికారి కేఎల్ ప్రభాకరరావు ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులు, సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఐనంపూడి శ్రీనివాసరావు, యూనిట్ ఇన్‌చార్జి శ్రీనివాసరెడ్డి, సెక్రటరి మురళికృష్ణారెడ్డి, వార్డుమెంబర్లు పాల్గొన్నారు.

కొల్లూరులో...

కొల్లూరు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : నూతనంగా 150 మందికి వితంతు పింఛన్లు మంజూరయ్యాయని టీడీపీ మండల అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ అన్నారు. కొల్లూరులో శుక్రవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వితంతు పింఛన్ మంజూరు చేస్తూ రూ.4 వేలు ఇస్తుందన్నారు.

నడింపల్లిలో....

చెరుకుపల్లి, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఆయా సచివాలయ సిబ్బంది శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈనెలలో కొత్తగా మంజూరైన 171 స్పౌజ్ పెన్షన్లు కూడా పంపిణీచేయడం జరిగిందని ఎంపీడీవో షేక్‌మహబూబ్ సుభాని తెలిపారు. రేపల్లె మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ గోగినేని వసుధ మాట్లాడుతూ నడింపల్లిలో ఎనిమిది మందికి కొత్తగా స్పౌజ్ పెన్షన్లు మంజూరు కాగా అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గూడవల్లి సాగునీటి సంఘం ప్రెసిడెంట్ గోగినేని రామాంజనేయులు, గ్రామ టీడీపీ ప్రెసిడెంట్ కొడాలి తల్పశాయి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ మాసోత్సవాలు ప్రారంభం

బాపట్ల రూరల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ మాసోత్సవాల కార్యక్రమాలు ప్రారంభించటం జరిగాయని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు కోట వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. వెదుళ్ళపల్లి జనవిజ్ఞానవేదిక కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాలగంగాధర్ తిలక్ భారత స్వాతంత్ర్య జాతీయోద్యమాన్ని కొత్తపుంతలు తొక్కించారన్నారు. 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవాలు ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కె.సత్యనారాయణ, మస్తాన్‌వలి, ఎస్‌కే సుభానీ, కె.విజయభారతి పాల్గొన్నారు.

జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలి

వేమూరు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం నిర్వహించే జాబ్‌మేళాలను సద్వినియోగం చేసుకోవాలని వేమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గాయత్రి అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ నిర్వహించిన జాబ్‌మేళాలో శుక్రవారం 10 కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. 84 మంది నిరుద్యోగ యువత హాజరు కాగా వారిలో 23 మందికి వివిధ కంపెనీల ద్వారా ఉద్యోగాల కల్పన నియామక పత్రాలను ప్రిన్సిపల్ చేతుల మీదుగా అందజేశారు. జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి బి.శ్రీనివాస్, ఏపీఎస్‌డీసీ కోఆర్డినేటర్ రాజేశ్వరి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

దీక్షకు అనుమతి లేదని వైసీపీ నాయకుల అరెస్టు



అశోక్‌బాబును అరెస్టుచేసి స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

రేపల్లె, ఆగస్టు 1(ఆంధ్ర జ్యోతి) : డివిజన్ పరిధిలోని వేమూరు, రేపల్లె నియోజకవర్గాల్లో కాల్వలు, డ్రెయిన్లలో పూడిక తీతలు తీయించాలని, అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా స్పందించటం లేదని వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు అన్నారు. స్థానిక డ్రెయినేజీ కార్యాలయం వద్ద తమ సమస్యను చెప్పుకునేందుకు రైతులు, వైసీపీ నాయకులు కలిసి కార్యాలయంకు వస్తే అధికారులు ఎవరూ స్పందించకపోవటంతో కార్యాలయం వద్ద శుక్రవారం నిరసన దీక్ష ప్రారంభించారు. దీంతో పట్టణ సీఐ అనుమతి లేకుండా దీక్షను చేయరాదని వారికి తెలిపారు. వారు వినకపోయేసరికి అశోక్‌బాబు, వైసీపీ నాయకులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

గౌతులచ్చన్న ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

రేపల్లె, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : గౌతులచ్చన్న ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని రెవెన్యూ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. స్థానిక నిజాంపట్నం రోడ్డులోని సర్దార్ గౌతులచ్చన్న కాంస్య విగ్రహాన్ని శుక్రవారం మంత్రి అనగాని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు తాతా ఏడుకొండలు, కేసన రామకృష్ణ, చెన్ను నాగమల్లేశ్వరరావు, జనసేన పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా హేమంత్‌కుమార్

కొల్లూరు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ మండల అధ్యక్షుడిగా తుంగల హేమంత్‌కుమార్ నియమితులయ్యారు. కొల్లూరులోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం మండల అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియ నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు కొండమూది బంగారుబాబు నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడిని పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వేమూరు అసెంబ్లీ కన్వీనర్ గళ్లా వెంకట కోటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్రా వెంకటరామకృష్ణ, సీనియర్ నాయకులు రాంపల్లి జగన్నాధశాస్త్రి, సుగ్గున గణేష్‌బాబు, తోట కిషోర్, బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో తనిఖీలు

భట్టిప్రోలు (కొల్లూరు), ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎంపీపీ డి.లలితకుమారి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. భట్టిప్రోలులోని అంగన్‌వాడీ కేంద్రాలు శుక్రవారం తనిఖీ చేసి చిన్నారులకు అందిస్తున్న ఆహార పదార్థాలు, రికార్డులు పరిశీలించారు. లబ్ధిదారులకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని అందించడంతో పాటు గర్భిణీలు, బాలింతలకు అవసరమైన వైద్య సేవలను అందించాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో కౌతరపు పద్మావతి, కార్యకర్తలు భద్రకాళి, సుజాత పాల్గొన్నారు.

పండుగ వాతావరణంలో పెన్షన్ల పంపిణీ

● వితంతువులకు వెంటనే పింఛన్లు అందిస్తాం

● రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని



పెనుమూడిలో పింఛన్లు పంపిణీ చేస్తున్న మంత్రి అనగాని, కలెక్టర్ వెంకటమురళి

రేపల్లె, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి) : ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తుందని, వితంతువులకు వెంటనే పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. మండలంలోని పెనుమూడి గ్రామంలో శుక్రవారం ఇంటింటికి తిరుగుతూ పింఛన్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పండుగ వాతావరణంలో పెన్షన్‌లను పంపిణీ చేస్తున్నామని, ఏదైనా కారణం చేత వరుసగా రెండు నెలలు పెన్షన్ తీసుకోకపోతే మూడో నెలలో మొత్తం కలిపి ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంకటమురళి, ఆర్డీవోరామలక్ష్మి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : అనగాని



పెనుమూడిలో కృష్ణమ్మకు హారతులు ఇస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

రేపల్లె, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ఎగువ నుంచి కృష్ణానదికి వరదనీరు ఉధృతంగా వస్తున్న తరుణంలో తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. వరద తగ్గాలని బాపట్ల జిల్లా రేపల్లె మండలంలోని పెనుమూడి పుష్కర ఘాట్ వద్ద శుక్రవారం మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి కృష్ణమ్మకు హారతులు ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ కృష్ణానదికి పైనుంచి 7 లక్షల క్యూసెక్కుల నీరు విడుదలైతేనే ప్రమాదమన్నారు. కరకట్టపై పెట్రోలింగ్ నిర్వహించి బలహీనంగా ఉన్న ప్రాంతాలను పటిష్ఠ పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంకటమురళి, ఆర్డీవో రామలక్ష్మి, తహసీల్దారు మోర్ల శ్రీనివాసరావు, కృష్ణాపశ్చిమడెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీధరరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు రేపల్లె రామాంజనేయులు పాల్గొన్నారు.

సాగుకు 14 గంటలు విద్యుత్ ఇవ్వండి

● ఎమ్మెల్యే ఆనందబాబును కోరిన రైతులు

వేమూరు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పెరవలి, పెరవలిపాలెం, గారమాల పరిధిలో ఉన్న ఖరీఫ్ సాగు భూములకు సాగు నిమిత్తంగా ప్రస్తుతం సరఫరా చేస్తున్న 8 గంటల విద్యుత్ సరిపోవడం లేదని పది రోజుల పాటు కనీసం రోజుకు 14 గంటలు సరఫరా ఇప్పించాలని ఆయా గ్రామాల రైతులు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబును కోరారు. కోడిపర్రులో మాజీ ఎంపీపీ చవ్వాకుల రాఘవరావు రెండు గ్రామాల సాగు సమస్యలను వివరించారు. విద్యుత్ శాఖ అధికారులతో చర్చించి సహకరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

తల్లిపాలు శిశువుకు మేలు : సీడీపీవో

రేపల్లె, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : తల్లిపాలు శిశువుకు ఆరోగ్యకరంగా ఉంటాయని సీడీపీవో సుచిత్ర అన్నారు. పట్టణంలోని ఆలీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాలవారోత్సవాల్లో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం గర్భవతులకు శ్రీమంత కార్యక్రమాలను నిర్వహించి పోషకాహార కిట్లను తల్లులకు ఇంటింటికి అందించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సీహెచ్ హిమబిందు, టి.రాధిక, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

● వేమూరు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : తల్లిపాల సంస్కృతి వారోత్సవానికి ప్రాధాన్యమిద్దామని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అమృతవాణి అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలో భాగంగా శుక్రవారం మండలంలోని కుచ్చెళ్లపాడులో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ పి.రోజా కుమారి, ఆదిలక్ష్మి, జయశ్రీ, కార్యకర్తలు అనసూయమ్మ, వెంకాయమ్మ పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి

రేపల్లె, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : స్మార్ట్‌మీటర్లు రద్దుచేసి పెంచుతున్న విద్యుత్ చార్జీలను తగ్గించాలని సీపీఎంఎల్ రాష్ట్రనాయకులు ఎం.శోభారాణి అన్నారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో విద్యుత్ చార్జీలను తగ్గించాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. సీపీఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సీహెచ్ మణిలాల్, ప్రజా సంఘాల నాయకులు వై.కిషోర్, కె.లక్ష్మణ్‌రావు, వి.దనమ్మ, నాంచారమ్మ, నవీన్, బి.ఆగస్టిన్, కె.ఆశీర్వాదం, కె.రమేష్, సుబ్బారావు, పీటర్‌పాల్ పాల్గొన్నారు.

●కొల్లూరు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఐక్యంగా ఎదుర్కొందామని వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు అన్నారు. కిష్కిందపాలెంలో శుక్రవారం ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అదాని కోసం స్మార్ట్‌మీటర్లు బిగించి ప్రజలపై అదనపు భారం మోపుతుందని ఆరోపించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి.కృష్ణమోహన్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వి.వెంకట్రామయ్య, నాయకులు పి.నాగమల్లేశ్వరరావు, బీఎల్‌కే ప్రసాద్, రామస్వామి, నాగేశ్వరరావు, బి.సుబ్బారావు పాల్గొన్నారు.



వాసవి మాతకు పసుపుతో అభిషేకం

పొన్నూరుటౌన్, ఆగస్టు1(ఆంధ్రజ్యోతి): పొన్నూరు పట్టణంలో వేంచేసిన వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శ్రావణ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామున అమ్మవారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం 108 కేజీల పసుపుతో వాసవి మాతను అభిషేకించారు. భక్త బృందం ఆధ్వర్యంలో లలిత సహస్ర నామ పారాయణం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.

సేమఉచితంగా.. ఆమె అనుకున్నట్టు జీవించేలా!



వేమూరు కేంద్రంలో కుట్టు శిక్షణ తీసుకుంటున్న మహిళలు

- పేదింటి మహిళలకు ప్రభుత్వం చేయూత
- ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ
- అనంతరం ఫ్రీగా మిషన్ల పంపిణీ

వేమూరు, ఆగస్టు 01 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని పేదింటి మహిళలకు.. ఆర్థిక స్వావలంబన కల్పించే దిశలో కుట్టు మిషన్ ఉచిత శిక్షణ చేయూతను అందిస్తోంది. స్వయం ఉపాధితో వారు అభివృద్ధి చెందాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించింది. తొలి దశలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఈడబ్ల్యూఎస్ సహకారంతో శిక్షణ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. వేమూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో.. ఫేజ్-1లో వేమూరు, కొల్లూరు, భట్టిప్రోలు మండల కేంద్రాల్లో శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించారు. ఒక్కో కేంద్రంలో ఇద్దరు మహిళా శిక్షకులను నియమించారు. 400 మంది మహిళలు శిక్షణకు హాజరవుతున్నారు. మూడు నెలల శిక్షణ అనంతరం ప్రభుత్వం నాణ్యమైన కుట్టు మిషన్లను వారికి ఉచితంగా పంపిణీ చేయనుంది. ఒక కుట్టు మిషన్ ఖరీదు రూ.7 వేలు దాకా ఉంటుంది. శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత పరీక్ష నిర్వహిస్తారు. టైలరింగ్ నైపుణ్యాన్ని మెరుగు పరుచుకునేందుకు.. ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని మహిళలు చెబుతున్నారు. ప్రభుత్వం రాబోయే రోజుల్లో ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సుల్లో కూడా ప్రత్యేక శిక్షణ ఇవ్వనుంది. రాష్ట్ర వ్యాప్తంగా లక్షా రెండు వేల మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్నారు. ప్రతి నియోజకవర్గానికి మూడు వేల మంది మహిళలకు కుట్టు మిషన్లను ఉచితంగా పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఫేజ్-1, 2, 3 విభాగాల్లో శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. శిక్షణ సమయంలో ఉదయం, సాయంత్రం ముఖ ఆధారిత హాజరు తీసుకుంటున్నారు. కేవలం బీసీ మహిళలే కాకుండా ఆర్థికంగా వెనుబడిన కుటుంబాలకు చెందిన మహిళలను కూడా గుర్తించి వారికి శిక్షణ ఇస్తున్నారు. 18 నుంచి 50 సంవత్సరాల మధ్య వయసు మహిళలను గుర్తిస్తున్నారు. కుల ధ్రువీకరణ, ఆధార్, వయసు, ఆదాయ ధ్రువపత్రాల దరఖాస్తుతో పాటు తప్పనిసరిగా వీటిని జతపరచాలి. వితంతువులు, దివ్యాంగ మహిళలు కూడా ప్రాధాన్యం ఇస్తున్నారు. హాజరు విషయంలో 85 శాతం తగ్గకుండా ఉండాలని కూడా నిబంధన పెట్టారు. మహిళలు ఎంతో ఉత్సాహంతో శిక్షణలో పాల్గొంటున్నారు. కూటమి ప్రభుత్వానికి, మహిళల స్వయం ఉపాధి కోసం ప్రత్యేక ఆలోచనలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు.

ప్రభుత్వానికి రుణపడి ఉంటాం



మహిళల స్వయం ఉపాధి కోసం.. ఉచితగా కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాలతో పాటు అనేక పథకాల ద్వారా చేయూతనిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతగానో రుణపడి ఉంటామని శిక్షణలో పాల్గొన్న వరహాపురానికి పులివర్తి నాగలక్ష్మి సంతోషం వ్యక్తం చేశారు. మెరుగైన విధానంలో శిక్షణ పొందుతున్నట్లు చెప్పారు.

బాబు పాలనలో..

ప్రాజెక్టులన్నింటికీ.. జలకళ

- 75 రోజుల్లో వెల్లటూరు ఆక్విటెక్ పూర్తి
- 35 వేల ఎకరాలకు సాగునీరు
- ప్రారంభోత్సవంలో మంత్రి అనగాని



శిలాఫలకాన్ని ఆవిష్కరించిన మంత్రి అనగాని, ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, కలెక్టర్ వెంకటమురళి

రేపల్లె, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నీ నిండుకుండలా కళకళలాడుతున్నాయని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం భట్టిప్రోలు మెయిన్ డ్రెయిన్‌పై నిర్మించిన వెల్లటూరు ఆక్విటెక్‌ను మంత్రి అనగాని ఎమ్మెల్యే ఆనంద్‌బాబు, కలెక్టర్ వెంకటమురళితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంకుస్థాపన చేసిన 75 రోజుల్లోనే ఆక్విటెక్‌ను నిర్మించడం ఓ రికార్డుగా పేర్కొన్నారు. రైతులకు ఖరీఫ్ సీజన్‌లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు రూ.10.75 కోట్లతో నిర్మించిన ఈ ఆక్విటెక్ ద్వారా వేమూరు, రేపల్లె నియోజకవర్గాల్లోని 35 వేల ఎకరాల సాగు నీరు సౌకర్యం కలుగుతుందన్నారు. గత వైసీపీ పాలనలో కనీసం మరమ్మతులు కూడా నిర్వహించకపోవడంతోనే ఆక్విటెక్ గతేడాది కూలిపోయిందన్నారు. రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో.. యుద్ధ ప్రాతిపదికన ఆక్విటెక్ పనులు పూర్తిచేశామన్నారు. వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి అని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసీపీలో కాల్వలు, డ్రెయిన్లకు కనీస మరమ్మతులు నిర్వహించిన దాఖలాలు లేవన్నారు. కృష్ణా పశ్చిమడెల్టాలో రూ.వందల కోట్లు వెచ్చించి కాల్వలు, డ్రెయిన్ల మరమ్మతులు నిర్వహించి చివరి భూముల వరకు సాగు నీరు అందించేలా కృషి చేశామన్నారు. ఆక్విటెక్‌ను మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ తక్కువ కాలంలో రైతుల ప్రయోజనాల కోసం దగ్గరుండి పూర్తి చేయించారని కొనియాడారు. ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కలెక్టర్ వెంకటమురళి మాట్లాడుతూ రైతుల కోసం ఆక్విటెక్ నిర్మాణం తక్కువ కాలంలోనే పూర్తి చేయడం జరిగిందని, రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తొలుత వెల్లటూరు మెయిన్ కెనాల్ నుంచి భట్టిప్రోలు కాల్వకు పూజలు నిర్వహించి, సాగునీటిని మంత్రి అనగాని, ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, కలెక్టర్ వెంకటమురళి విడుదల చేశారు. మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య, ఆర్డీఓ రామలక్ష్మి, కృష్ణాపశ్చిమడెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీధరరావు, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటరత్నం, డ్రెయినేజీ ఈఈ ప్రేమ్‌కుమార్, ఇరిగేషన్ ఈఈ సుధాకర్, క్వాలిటీ కంట్రోల్ డీఈ నాగబాబు, రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు,తాతా ఏడుకొండలు, వేమూరు ఏఎంసీ చైర్మన్ గొట్టిపాటి పూర్ణకుమారి, భట్టిప్రోలు పీఏసీఎస్ పరుచూరి రమేష్, భట్టిప్రోలు టీడీపీ అధ్యక్షుడు నూతక్కి దినకరబాబు తదితరులు పాల్గొన్నారు.

గుత్తేదారి ఆ చెట్లనూ నరికేస్తున్నారు

వేమూరు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : మూతపడ్డ జంపని షుగర్ ఫ్యాక్టరీ ప్రాంగణంలోని చెట్లను టెండర్‌పై దక్కించుకున్న కాంట్రాక్టర్ హద్దు మీరారు. ఆర్అండ్‌బీ పరిధిలోని చెట్లను కూడా నరికి వేశారు. ఫ్యాక్టరీకి సంబంధించిన 77 ఎకరాల భూమిలో ఉన్న చెట్లను పూర్తిగా తొలగించేందుకు.. రూ.55 లక్షలకు టెండర్ పద్ధతిలో కాంట్రాక్టర్ ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఇందులో భాగంగా ఫ్యాక్టరీ, ఉద్యోగుల నివాస గృహాలు, ఫ్యాక్టరీకి చెందిన మాగాణి భూముల ప్రాంగణాల్లోని చెట్లను మాత్రమే అతను నరికి తరలించుకోవాల్సి ఉంది. కానీ, ఫ్యాక్టరీ ఎదురుగా ఉన్న ఆర్అండ్‌బీ రోడ్డు మార్జిన్‌లోని చెట్లను కూడా నరికి తరలిస్తున్నారు. దాతలు, ప్రభుత్వం ఎంతో కాలం క్రితం నీడనిచ్చే ఈ చెట్లను పెంచడం జరిగింది. ఈ చెట్లను నరికి తరలిస్తుంటే ఆర్అండ్ బీ శాఖ, జంపని గ్రామ పంచాయితీ శాఖ చోద్యం చూడటం పట్ల పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఫ్యాక్టరీ సమీపంలోని ఆర్అండ్‌బీ పరిధిలో నరికేసిన వృక్షాలు



దొంగలు దొరికారు

(1వ పేజీ తరువాయి)

వెలుగులోకి వచ్చాయి. ఒక్క సూర్యలంకలోని హరిత రిసార్టు పేరిటనే 49 ఫిర్యాదులు వచ్చాయి. ఏపీ, తెలంగాణలో కలిపి 59 ఫిర్యాదులు రాగా దేశంలోని 18 రాష్ట్రాల పరిధిలో 127 ఫిర్యాదులు నమోదయ్యాయి. అయితే రాజస్థాన్‌లో రెండు, బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఒక్కటి మాత్రమే కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో సైబర్ నిందితులను పట్టుకోవడానికి బాపట్ల జిల్లా పోలీసులు దాదాపు ఏడాది పాటు శ్రమించి ముఠా గుట్టురట్టు చేశారు. సూర్యలంక తీరంలోని హరిత రిసార్ట్ పేరితో 49, తిరుమల, శ్రీశైలం, త్రయంబకేశ్వర్ దేవస్థానాల పేరిట 11, మేరు మహదేవ్ రిసార్ట్ పేరుతో 2 నకిలీ వెబ్‌సైట్లు, ఇతర హోటల్ గదుల బుకింగ్ మోసాలు 12తో పాటు ఓఎల్ఎక్స్ స్కామ్‌లు, ఫేక్ ఐడెండిటీలు, యూపీఐతో పాటు ఇతర ఆన్‌లైన్ మోసాలు 52 వరకు చేసినట్లు పోలీసులు ప్రాథమికంగా తేల్చారు. ఈ నకిలీ సైట్ల ద్వారా సుమారు రూ.50 లక్షలు కొల్లగొట్టారని నిర్ధారించారు. అమాయకపు విద్యార్థులకు డబ్బు ఆశచూపి వారి చేత బ్యాంకు ఖాతాలు ఓపెన్ చేయించి ఆ అకౌంట్ నంబర్లనే వెబ్‌సైట్లలో మార్చిమార్చి ఉంచి మోసాలకు తెరతీశారు. అక్కడ నుంచి మరో ఖాతాకు ఇలా దాదాపు 5 అకౌంట్లు మారిన తర్వాతనే తమ ఖాతాలకు సొమ్ము వచ్చేలా నిందితులు జాగ్రత్త పడ్డారు. ఎండ్ యూజర్ల వివరాలు రాజస్థాన్‌లోని డిగ్ జిల్లా సహసన్ ప్రాంతం అని పోలీసుల విచారణలో తేలింది. అక్కడ రెండు వారాలు దర్యాప్తు చేపట్టిన పోలీసులు జూలై 23న పరంజిత్(20), బిట్టూ(21)లను అదుపులోకి తీసుకుని వారి నుంచి 5జీ మొబైల్‌తో పాటు రెండు సిమ్‌కార్డులను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అక్కడ స్థానిక కోర్టులో హాజరుపరిచి ట్రాన్సిట్ రిమాండ్ ద్వారా గుంటూరు జిల్లా జైలుకు తరలించిన పోలీసులు విచారణ కోసం నిందితులను రెండురోజుల పాటు కస్టడీలోకి తీసుకున్నారు. ఈ సైబర్ నేరాల వెనక మరికొంత మంది కూడా ఉన్నారని వారి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు చెప్పారు.

రెండు టీంలు.. పక్కా ప్రణాళికతో

ఈ కేసు విచారణకు సంబంధించి రెండు టీంలను ఎస్పీ తుషార్ డూడీ నియమించారు. ఏడుగురు పోలీసులతో ఐటీ సైబర్ కోర్ టీంను, ఐదుగురు పోలీసులతో విచారణ అండ్ ఫీల్డ్ టీం ఇంకోదానిని ఏర్పాటు చేసి నిత్యం దర్యాప్తు పురోగతిని పర్యవేక్షించారు. బ్యాంకు ఖాతాలు మొదలుకుని ఐఎఫ్ఎస్‌సీ కోడ్ల వరకు ఏ ఒక్క సాంకేతిక అంశాన్ని వదలకుండా జల్లెడ పట్టారు. ఐపీ అడ్రస్‌లను నిత్యం ట్రాక్‌లో ఉంచుతూ మూలాలు తెలుసుకోవడంలో విజయం సాధించారు. పోలీసు విచారణలో భాగంగా తొలుత ముగ్గురు విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లోకి ఈ నగదు వెళ్లినట్లు గుర్తించారు. వీరంతా కూడా రాజస్థాన్‌కు చెందిన వారు కావడంతో అక్కడకే వెళ్లి విచారణ చేపట్టారు. అమాయక విద్యార్థులను ఎరగా వేసి సైబర్ నేరగాళ్లు పబ్బం గడుపుకున్నారని పోలీసులు గుర్తించారు. ఆ తర్వాత పక్కా ఆధారాలతో రెండోసారి రాజస్థాన్ వెళ్లిన పోలీసులు దాదాపు రెండు వారాల పాటు అక్కడ విచారణ జరిపి నిందితులను గుర్తించారు. రాజస్థాన్‌లోని డిగ్ జిల్లాలోని సహసన్ ప్రాంతానికి కొత్త వ్యక్తులు వెళ్లడం దాదాపు అసాధ్యం. పైగా అక్కడ స్థావరం ఏర్పాటు చేసుకున్న నిందితులు బయటి నుంచి ఆ ప్రాంతంలోకి ఎవరైనా వ్యక్తులు వస్తే తెలిసే విధంగా నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. ఈ క్రమంలో రెండు సార్లు ప్రయత్నించి విఫలమైన పోలీసులు అక్కడ స్థానికంగా ఉన్న ఫారెస్ట్ అధికారి సాయంతో ఎట్టకేలకు నిందితులను అదుపులోకి తీసుకోగలిగారు.



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ తుషార్‌డూడీ

ప్రత్యేక అభినందనలు తెలిపిన ఎస్పీ

ఎన్నో కష్ట నష్టాల కోర్చి ఈ కేసును ఛేదించిన రెండు టీంలను ఎస్పీ తుషార్ డూడీ ప్రత్యేకంగా అభినందించారు. ఇదే సమయంలో నకిలీ వెబ్‌సైట్ల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు. అనుమానాస్పద లింకులు క్లిక్ చేయవద్దని, గదులు బుకింగ్ చేసే ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సైబర్ మోసాల బారిన పడిన వారు టోల్ ఫ్రీ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని ఎస్పీ తుషార్ డూడీ కోరారు.

తింటే తిప్పలే!

- రంగులు, నిల్వ మాంసంతో తయారీ
- నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలిస్తున్న హోటళ్లు
- డబ్బులు ఇచ్చి జబ్బులను ఆహ్వానిస్తోన్న ఆహారప్రియులు
- నిబంధనల ఊసే కరువు.. పత్తాలేని ఫుడ్ సేఫ్టీ విభాగం

(బాపట్ల, ఆంధ్రజ్యోతి): ఒకప్పుడు బిర్యానీ అంటే నగరాలు, పెద్దపెద్ద పట్టణాలకే పరిమితం. ప్రస్తుతం బిర్యానీ సెంటర్లు మండల కేంద్రాల నుంచి ఓ మోస్తరు పెద్ద గ్రామాలకూ విస్తరించాయి. బిర్యానీ అంటే చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా భుజించడానికి ఇష్టపడతారు. ఇదే అవకాశంగా తక్కువ ధర అంటూ కూల్‌డ్రింక్ ఉచితం అంటూ రకరకాల ఆఫర్లతో ఆహార ప్రియులను ఆకర్షిస్తూ బిర్యానీ సెంటర్లను విస్తరిస్తున్నారు. జిల్లా కేంద్రాలైన గుంటూరు, బాపట్ల, నరసరావుపేటలతో పాటు మున్సిపల్ పట్టణాల్లో కరోనా అనంతరం వందల సంఖ్యలో బిర్యానీ సెంటర్లు వెలిశాయంటే వాటికి ఉన్న డిమాండ్ అర్థమవుతోంది. అందరికీ అందుబాటు ధరలో లభ్యమవుతోన్న బిర్యానీలో నాణ్యత ఎంత అంటే ఎవరూ చెప్పలేరు. లాభార్జనే ధ్యేయంగా కాసుల వేట సాగిస్తున్న నిర్వాహకులు ప్రజల ఆరోగ్యాలను పణంగా పెడుతున్నారు. కనులకు ఇంపుగా ఉండడం కోసమో, కృత్రిమ రుచుల కోసమో బిర్యానీతో పాటు ఇతర మాంసాహార వంటకాలలో విపరీతంగా ప్రమాదకరమైన రంగులు కలుపుతున్నారు. వీటిని కలపడం వల్ల ఆరోగ్యానికి హానికరమైన రసాయనాలను వినియోగదారులు కొని మరీ తింటున్నారు. వాడిన నూనెనే తిరిగి వాడడం మొదలుకుని, అపరిమితంగా ఫుడ్ కలర్ వాడడం వల్ల ప్రజల ఆరోగ్యాలకు ఎన్నో అనర్థాలు వాటిల్లుతున్నాయి. నాణ్యత విషయంలో తోపుడుబండ్ల దగ్గర నుంచి కాస్ట్‌లీ రెస్టారెంట్ల వరకు అదే దారి. పెద్ద రెస్టారెంట్ల వైపు కన్నెత్తి చూడని అధికారులు, రోడ్డు పక్కన వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులను లక్ష్యంగా చేసుకుని తూతూమంత్రంగా తనిఖీలు చేపడుతున్నారన్న విమర్శలున్నాయి



డబ్బులు ఇచ్చి మరీ రోగాలకు ఆహ్వానం

రెస్టారెంట్లు మొదలుకుని రోడ్డు పక్కన హోటళ్ల వరకు జిల్లా వ్యాప్తంగా వేలల్లో ఉన్నాయి. ఇందులో అధికారికంగా రిజిష్టర్ అయినవి 20 శాతంలోపే. వీటిలో పెద్ద చిన్నా అన్న తేడా లేకుండా చాలావరకు హోటళ్లు, ఫుడ్, బిర్యానీ సెంటర్లలో ఆహార భద్రత నిబంధనలను పాటించే వారే లేరు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలల్లో రోజువారీ ఓపీల్లో దాదాపు 14 శాతం ఫుడ్‌పాయిజన్ సమస్యగానే నమోదవడం కల్తీ తీవ్రతకు అద్దం పడుతోంది. గ్యాస్ట్రో ఎంట్రాలజీ కేసులు కూడా పెద్దఎత్తు వస్తున్నాయి. నాణ్యత లేని ఆహార పదార్థాలతో గుండె, నరాలు, ఎముకల సమస్యలు తలెత్తడంతో పాటు చర్మ సంబంధిత వ్యాధులు వస్తున్నాయని వైద్యులు గుర్తించారు. కృత్రిమ రంగులు కలిపిన ఆహార పదార్థాలతో క్యాన్సర్ పొంచి ఉంది. పదార్థాల్లో కలిపే కెమికల్స్ వల్ల మహిళల్లో రుతుసంబంధమైన ఇబ్బందులు తలెత్తుతున్నాయని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. వేడివేడి ఆహార పదార్థాలను ప్లాస్టిక్ కవర్లు, బకెట్లు, డబ్బాల్లో ప్యాక్ చేస్తుండటం వల్ల కూడా క్యాన్సర్ కారక పదార్థాలు కొని మరీ తింటున్నారు.

నిబంధనల ఊసే లేదు

ఆహార పదార్థాల్లో కల్తీని నివారించడానికి ఏర్పాటు చేసిన ఆహార భద్రత, ప్రమాణాల చట్టం అమలు గురించి ఆలోచించే వారే లేరు. నిత్యం తనఖీలు చేపట్టి నిబంధనలు అమలవుతున్నాయో పరిశీలించి కల్తీలను అరికట్టేలా కఠిన చర్యలు తీసుకోవాల్సిన ఫుడ్ సేఫ్టీ అధికారులు బాధ్యతను విస్మరిస్తున్నారు. ఆహార భద్రతా చట్టం ప్రకారం 19 నిబంధనలు పాటించాలి. కానీ ఏ హోటల్, ఫుడ్‌సెంటర్‌లో వీటి జాడే కనబడదు. కల్తీ, కలుషిత, విష తుల్య ఆహార పదార్థాలను అడ్డుకోవాలన్న ఆలోచన ఆయా శాఖాధికారుల్లో లోపించింది. ఆహార పదార్థాలను నిత్యం పరిశీలిస్తూ కఠిన చర్యలకు ఉపక్రమించాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. ఆయా హోటళ్లలో వినియోగించే రంగుల డబ్బాలు, టేస్టింగ్ సాల్ట్ ప్యాకెట్లు బహిరంగంగానే దర్శనమిస్తున్నా అధికారులకు అవి కనబడడం లేదు. పెద్దఎత్తున బిర్యానీ హోటళ్లు వెలసి, రకరకాల ఆఫర్లు, కల్తీరంగులతో వినియోగదారులను ఆకర్షిస్తుంటే ఈ కల్తీదందా ఏదీ సదరు విభాగానికి కనబడకపోవడం మరింతగా విస్మయపరిచేదిలా ఉంది. పెద్ద సంఖ్యలో ఉన్నారు.

జాతీయ రహదారి ప్రాజెక్టుల..

శంకుస్థాపన ఏర్పాట్ల పరిశీలన

- మంగళగిరి సీకే కన్వెన్షన్‌లో కట్టుదిట్టమైన భద్రత చర్యలు



ఏర్పాట్లపై చర్చిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి, ఎన్‌హెచ్ఏ పీడీ పార్వతీశం

మంగళగిరి, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీలు పాల్గొననున్న జాతీయ రహదారి ప్రాజెక్టుల శంకుస్థాపన, జాతికి అంకితం తదితర కార్యక్రమాలకు సంబంధించి ఏర్పాట్లను, జాతీయ హైవే అథారిటీస్ పీడీ పార్వతీశం, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. మంగళగిరి సీకే కన్వెన్షన్ హాలు పరిసరాల్లో వాహనాల పార్కింగ్, సభా వేదిక, సీటింగ్, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ, ఇతర అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గుంటూరు ఆర్డీఓ కె. శ్రీనివాసరావు, డీఎస్పీలు మురళీకృష్ణ, ఎం. రాము, డీటీసీ సీతారామిరెడ్డి, ఫైర్‌అధికారి వై. వెంకటేశ్వర్లు, ఏపీ సీపీడీసీఎల్ ఏఈ మల్లికార్జున, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఎస్. రవీంద్రరెడ్డి, ఎంటీఎంసీ డిప్యూటీ కమిషనర్ బి.శ్రీకాంత్, మంగళగిరి, గుంటూరు పశ్చిమ తహసీల్దార్లు కె.దినేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కోలాహలంగా తృతీయ సోపాన్ పరీక్ష శిబిరం



జాతీయ జెండాతో విన్యాసాలు చేస్తున్న విద్యార్థులు

నాదెండ్ల, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఇర్లపాడు కేంద్రీయ విద్యాలయంలో తృతీయ సోపాన్ పరీక్ష శిబిరం - 2025(సౌత్) శుక్ర వారం కోలాహలంగా ప్రారంభమైంది. హైదరాబాద్ డివిజన్ ఆధ్వర్యంలోని కేంద్రీయ విద్యాలయ భారత్ స్కౌట్స్, గైడ్స్ ఆధ్వర్యంలోని ఈ శిబిరానికి తెలంగాణ నుంచి 174 మంది విద్యార్థులు, 26 మంది ఎస్కార్ట్ టీమ్‌లు హాజరాయ్యాయి. ఈ సందర్భంగా స్కౌట్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు విద్యాలయ ప్రాంగణంలో మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. జాతీయ, స్కౌంట్స్ జెండాలతో విన్యాసాలతో గాడ్ ఆఫ్ ఆనర్ అందజేశారు. విద్యాలయం ప్రిన్సిపల్ నీరజ్ కుమార్ శ్రీ వాస్తవ మాట్లాడుతూ ఈ శిబిరం స్కౌట్స్, గైడ్స్ విద్యార్థుల్లో దేశభక్తి, ఐక్యత పెంపొందించేందుకు దోహద పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్వార్టర్ మాస్టర్, క్యాంపు అధికారి ఎస్.విజయ కుమార్, ఎల్‌వోసీ రమేష్ బాబు శిబిరం లక్ష్యాల గురించి వివరించారు.

లచ్చన్నగుడిపూడిలో కిడ్నీ రోగుల వివరాల సేకరణ



కిడ్నీరోగుల వివరాలు సేకరిస్తున్న వైద్య బృందం

తాడికొండ,ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని లచ్చన్నగుడిపూడి గ్రామంలో కిడ్నీ రోగుల వివరాలను సేకరించడానికి ప్రత్యేక వైద్య బృందం శుక్రవారం పర్యటించింది. గ్రామంలో సుమారు 20 మంది కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. ఇంత మందికి కిడ్నీ వ్యాధి రావడానికి గల కారణాలు తెలుసుకోవాడానికి ప్రత్యేక వైద్య బృందాన్ని డీఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి లచ్చన్నగుడిపూడికి పంపించారు. డీఎంహెచ్‌వో ఇప్పటికే గ్రామంలో పర్యటించారు. తాగునీటి వల్ల ఏమైన కిడ్నీ వ్యాధుల బారిన పడుతున్నారా.. అనే అనుమానంతో గ్రామంలో ఉన్న ఆర్‌వో ప్లాంట్ నీటిని, పంచాయతీ కొళాయి నీటి నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించారు. అంతేకాకుండా ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ ద్వారా వివరాలను సేకరిస్తున్నారు. బాధితుల ఆహరపు అలవాట్లు, ఇతర వ్యాధులకు ఏమైన మందులు వాడుతున్నారా అనే దానిపై వివరాలు సేకరించారు. సేకరించిన వివరాల నివేదికను ప్రభుత్వానికి పంపనున్నారు. నీటి నమూనాల రిపోర్టుల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటారని డాక్టర్లు పేర్కొన్నారు.

ఐసీడీఎస్‌కు మాతృ వందనం

సత్తెనపల్లి, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): గర్భిణులు, బాలింతల్లో రక్త హీనత నిర్మూలనకు అమలు చేస్తున్న ప్రధానమంత్రి మాతృ వందన యోజన, జననీ సురక్ష యోజన నిర్వాహణ బాధ్యతలను ప్రభుత్వం ఐసీడీఎస్‌కు అప్పగించింది. ఇప్పటి వరకు మాతృ వందనం అమలు బాధ్యతను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ చూసింది. ఇప్పుడు పూర్తిగా ఐసీడీఎస్‌కు అప్పగించింది. రెండు పథకాల నగదు రూ.6 వేలు మూడు విడతల్లో లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీల్లో గర్భిణుల నమోదును పునఃప్రారంభిస్తారు. కేంద్రా ల కార్యకర్తలకు ప్రత్యేక లాగిన్‌లు కేటాయించారు. గర్భిణుల ఆధార్ సంఖ్యతో నమోదుకు శ్రీకారం చుడతారు.

10,715 మంది గర్భిణులు

పల్నాడు జిల్లాలో 10,715 మంది గర్భిణులు, 9,671 మంది బాలింతలున్నారు. వీరిలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి మాతృ వందనం పథకం నగదు అందనుంది.

ఆ రెండు నెలలు ఎలా?

ప్రధానమంత్రి మాతృ వందన యోజన, జననీ సురక్ష యోజన పథకాలను ఆరోగ్య శాఖ ఈ ఏడాది మే నెల వరకు నిర్వహించింది. అప్పటి వరకు లబ్ధిదారులకు ప్రోత్సాహక నగదు మంజూరైంది. ఐసీడీఎస్ మాత్రం నేటి నుంచి ప్రారంభించింది. దీంతో జూన్, జూలై మాసాల్లో గర్భిణుల నమోదు, నగదు మంజూరు పై స్పష్టత లేదు. ఈ రెండు మాసాలు లబ్ధిదారుల నమోదు ఎవరు చేయాలి?, నిధులు పరిస్థితి ఏమిటి? అన్న దానిపై సమాచారం లేదు. ప్రభుత్వ పథకాలను పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని పల్నాడు జిల్లా ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి పేర్కొన్నారు.

నడిరోడ్డుపై వైసీపీ కార్యకర్తల హంగామా

- యువజన నేత పుట్టిన రోజు వేడుకలతో ప్రజలకు అసౌకర్యం
- ఏడుగురి అరెస్టు... పరారీలో మరికొందరు

గుంటూరు కార్పొరేషన్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : వైసీపీకి చెందిన యువజన విభాగం నాయకుడి పుట్టిన రోజు వేడుకల పేరిట బుధవారం అర్ధరాత్రి నడి రోడ్డుపై ఆ పార్టీ కార్యకర్తలు హంగామా చేశారు. దీనిపై ఫిర్యాదులు అందడంతో ఏడుగురు వైసీపీ కార్యకర్తలను అరెస్టు చేయగా.. మరికొందరు పరారీలో ఉన్నట్లు గుంటూరు ఈస్టు డీఎస్పీ షేక్ అబ్దుల్ అజీజ్, పాత గుంటూరు సీఐ వెంకటప్రసాద్ శుక్రవారం వెల్లడించారు. డీఎస్పీ కథనం ప్రకారం.. నగరానికి చెందిన వైసీపీ యుజన విభాగం అధ్యక్షుడు సీహెచ్ వినోద్ గత నెల 30న నగరంలోని మణిపురం బ్రిడ్జి వద్ద నడి రోడ్డుపై పుట్టిన రోజు వేడుకలు జరిపారు. ఈ వేడుకల్లో నెహ్రూనగర్, ఇజ్రాయెల్ పేటకు చెందిన వైసీపీ కార్యకర్తలు పాల్గొని అర్ధరాత్రి కేక్ కటింగ్ చేశారు. భారీ బాణ సంచా కాలుస్తూ.. మందుగుండు సామగ్రి పేల్చారు. దీంతో స్థానికులకు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పాత గుంటూరు పోలీసులు వైసీపీకి చెందిన ఏడుగురు కార్యకర్తలను అరెస్టు చేశారు. మరికొందరు పరారీలో ఉన్నట్లు డీఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ నడి రోడ్డుపై బర్త్‌డే పార్టీలు చేసుకోవడం నిషేధమని, ప్రజలకు అసౌకర్యం కలిగించినా, ఇక ఎలాంటి చర్యలకు పాల్పడినా.. కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



పమిడిపాడు హైస్కూల్‌లో విద్యార్థులకు భోజనంలో మజ్జిగ పోస్తున్న రిటైర్డ్ ప్రొఫెసర్ జాగర్లమూడి వెంకటేశ్వర్లు

విద్యార్థులకు రోజూ మజ్జిగ

మేదరమెట్ల, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వ మధ్యాహ్నం భోజనం అందిస్తోంది. వారికి పెరుగు, మజ్జిగను ప్రభుత్వం ఇవ్వడం లేదు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో పమిడిపాడు గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్ జాగర్లమూడి వెంకటేశ్వర్లు పాఠశాల విద్యార్థులకు రోజూ భోజనంలో మజ్జిగ అందించడానికి ముందుకు వచ్చారు. పాఠశాల నడిచిన ప్రతిరోజూ విద్యార్థులకు సరిపడా పాలను ఆయన పంపిస్తున్నారు. మధ్యాహ్న భోజన సిబ్బంది వాటిని మజ్జిగా మార్చి విద్యార్థులకు అందిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొంతు అంజయ్య తెలిపారు.

దొంగలు దొరికారు

(5వ పేజీ తరువాయి)

వెలుగులోకి వచ్చాయి. ఒక్క సూర్యలంకలోని హరిత రిసార్టు పేరిటనే 49 ఫిర్యాదులు వచ్చాయి. ఏపీ, తెలంగాణలో కలిపి 59 ఫిర్యాదులు రాగా దేశంలోని 18 రాష్ట్రాల పరిధిలో 127 ఫిర్యాదులు నమోదయ్యాయి. అయితే రాజస్థాన్‌లో రెండు, బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఒక్కటి మాత్రమే కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో సైబర్ నిందితులను పట్టుకోవడానికి బాపట్ల జిల్లా పోలీసులు దాదాపు ఏడాది పాటు శ్రమించి ముఠా గుట్టురట్టు చేశారు. సూర్యలంక తీరంలోని హరిత రిసార్ట్ పేరితో 49, తిరుమల, శ్రీశైలం, త్రయంబకేశ్వర్ దేవస్థానాల పేరిట 11, మేరు మహాదేవ్ రిసార్ట్ పేరుతో 2 నకిలీ వెబ్‌సైట్లు, ఇతర హోటల్ గదుల బుకింగ్ మోసాలు 12తో పాటు ఓఎల్‌ఎక్స్ స్కామ్‌లు, ఫేక్ ఐడెంటిటీలు, యూపీఐతో పాటు ఇతర ఆన్‌లైన్ మోసాలు 52 వరకు చేసినట్లు పోలీసులు ప్రాథమికంగా తేల్చారు. ఈ నకిలీ సైట్ల ద్వారా సుమారు రూ.50 లక్షలు కొల్లగొట్టారని నిర్ధారించారు. అమాయకపు విద్యార్థులకు డబ్బు ఆశచూపి వారి చేత బ్యాంకు ఖాతాలు ఓపెన్ చేయించి ఆ అకౌంట్ నంబర్లనే వెబ్‌సైట్లలో మార్చిమార్చి ఉంచి మోసాలకు తెరతీశారు. అక్కడ నుంచి మరో ఖాతాకు ఇలా దాదాపు 5 అకౌంట్లు మారిన తర్వాతనే తమ ఖాతాలకు సొమ్ము వచ్చేలా నిందితులు జాగ్రత్త పడ్డారు. ఎండ్ యూజర్‌ల వివరాలు రాజస్థాన్‌లోని దిగ్ జిల్లా సహసన్ ప్రాంతం అని పోలీసుల విచారణలో తేలింది. అక్కడ రెండు వారాలు దర్యాప్తు చేపట్టిన పోలీసులు జూలై 23న పరంజిత్(20), బిట్టూ(21)లను అదుపులోకి తీసుకుని వారి నుంచి 5జీ మొబైల్‌తో పాటు రెండు సిమ్‌కార్డులను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అక్కడ స్థానిక కోర్టులో హాజరుపరిచి ట్రాన్సిట్ రిమాండ్ ద్వారా గుంటూరు జిల్లా జైలుకు తరలించిన పోలీసులు విచారణ కోసం నిందితులను రెండురోజుల పాటు కస్టడీలోకి తీసుకున్నారు. ఈ సైబర్ నేరాల వెనక మరికొంత మంది కూడా ఉన్నారని వారి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు చెప్పారు.

రెండు టీంలు.. పక్కా ప్రణాళికతో

ఈ కేసు విచారణకు సంబంధించి రెండు టీంలను ఎస్పీ తుషార్ డూడీ నియమించారు. ఏడుగురు పోలీసులతో ఐటీ సైబర్ కోర్ టీంను, ఐదుగురు పోలీసులతో విచారణ అండ్ ఫీల్డ్ టీం ఇంకోదానిని ఏర్పాటు చేసి నిత్యం దర్యాప్తు పురోగతిని పర్యవేక్షించారు. బ్యాంకు ఖాతాలు మొదలుకుని ఐఎఫ్ఎస్‌సీ కోడ్ల వరకు ఏ ఒక్క సాంకేతిక అంశాన్ని వదలకుండా జల్లెడ పట్టారు. ఐపీ అడ్రస్‌లను నిత్యం ట్రాక్‌లో ఉంచుతూ మూలాలు తెలుసుకోవడంలో విజయం సాధించారు. పోలీసు విచారణలో భాగంగా తొలుత ముగ్గురు విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లోకి ఈ నగదు వెళ్లినట్లు గుర్తించారు. వీరంతా కూడా రాజస్థాన్‌కు చెందిన వారు కావడంతో అక్కడకే వెళ్లి విచారణ చేపట్టారు. అమాయక విద్యార్థులను ఎరగా వేసి సైబర్ నేరగాళ్లు పబ్బం గడుపుకున్నారని పోలీసులు గుర్తించారు. ఆ తర్వాత పక్కా ఆధారాలతో రెండోసారి రాజస్థాన్ వెళ్లిన పోలీసులు దాదాపు రెండు వారాల పాటు అక్కడ విచారణ జరిపి నిందితులను గుర్తించారు. రాజస్థాన్‌లోని దిగ్ జిల్లాలోని సహసన్ ప్రాంతానికి కొత్త వ్యక్తులు వెళ్లడం దాదాపు అసాధ్యం. పైగా అక్కడ స్థావరం ఏర్పాటు చేసుకున్న నిందితులు బయటి నుంచి ఆ ప్రాంతంలోకి ఎవరైనా వ్యక్తులు వస్తే తెలిసే విధంగా నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. ఈ క్రమంలో రెండు సార్లు ప్రయత్నించి విఫలమైన పోలీసులు అక్కడ స్థానికంగా ఉన్న ఫారెస్ట్ అధికారి సాయంతో ఎట్టకేలకు నిందితులను అదుపులోకి తీసుకోగలిగారు.

ప్రత్యేక అభినందనలు తెలిపిన ఎస్పీ

ఎన్నో కష్ట నష్టాల కోర్చి ఈ కేసును ఛేదించిన రెండు టీంలను ఎస్పీ తుషార్ డూడీ ప్రత్యేకంగా అభినందించారు. ఇదే సమయంలో నకిలీ వెబ్‌సైట్ల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు. అనుమానాస్పద లింకులు క్లిక్ చేయవద్దని, గదులు బుకింగ్ చేసే ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సైబర్ మోసాల బారిన పడిన వారు టోల్ ఫ్రీ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని ఎస్పీ తుషార్ డూడీ కోరారు.

పక్కవీధికెళ్లాలంటే.. 8 కిలోమీటర్లు ప్రయాణం

- పదేళ్లుగా అవస్థలు పడుతున్న తిమ్మనపాలెం ప్రజలు
- హైవేలో చాలాచోట్ల ఇదే పరిస్థితి

మేదరమెట్ల, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారికి రెండువైపులా ఉన్న తిమ్మన్నపాలెం వాసులుకు ప్రయాణ కష్టాలు తప్పడం లేదు. ఒక వీధి నుంచి ఇంకో వీధికెళ్లాలంటే 8 కిలోమీటర్లు తిరిగిరావల్సి వస్తోంది. గ్రామస్తులు పదేళ్ల ఇదే నరకం అనుభవిస్తున్నారు. జాతీయ రహదారిని నాలుగు లైన్లుగా నిర్మించేటప్పుడు తిమ్మనపాలెం వద్ద పశువులు రోడ్డు దాటడానికి వీలుగా పశువుల నడకదారి (క్యాటిల్ అండర్ పాస్) నిర్మించారు. రైతులు పశువులను ఈ అండర్ పాస్ నుంచి తోలుకు వెళ్లేవారు. జాతీయ రహదారికి రెండు పక్కల ఉన్న గ్రామంలోకి వెళ్లడానికి వీలుగా అక్కడ ఖాళీ వదిలారు. ఆ ఖాళీ నుంచి ప్రజలు, వాహనాలు అటు ఇటు ప్రయాణించేయి. దాదాపు 2500 జనభా ఉన్న తిమ్మనపాలెం గ్రామం రోడ్డుకు రెండు వైపుల ఉంది. పడమర వైపు యర్రబాలెం వెళ్లే రోడ్డులో ఎంతో చరిత్ర కలిగిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉంది. జాయతీ రహదారిని 6 వరుసలుగా (6 లైన్స్‌గా) విస్తరించినప్పుడు కూడా గ్రామస్థుల రాకపోకలకు వీలుగానే నిర్మించారు. రోడ్డు దాటే సమయంలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, రోడ్డు మధ్య నున్న గ్యాప్‌ను మూసి వేశారు. రోడ్డు దాటే సమయంలో 8 మంది మరణించడంతో పాటు అనేక మంది తీవ్ర గాయాలపాలయ్యారు. ఆ కారణంతో రాకపోకలకు వీలులేకుండా ఆ ఖాళీని మూసి వేశారు. ఇది జరిగి పది సంవత్సరాలు కావస్తోంది. ఇప్పుడు రోడ్డుకు పడమర వైపు ఉన్న వాళ్ల రోడ్డుకు తూర్పున ఉన్న వీధికి వెళ్లాలంటే మేదరమెట్ల వచ్చి అండర్ పాస్ నుంచి వెనుదిరిగి వెళ్లాల్సి వస్తోంది. రోడ్డుకు తూర్పు వైపు ఉన్నవారు పడమర వైపు వెళ్ళాలంటే 200 మీటర్లు కూడా లేని ఈ దూరానికి గ్రోత్ సెంటర్ వరకు వెళ్లి తిరిగి రావడానికి 2 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోంది. జాతీయ రహదారిని 6 వరుసలుగా నిర్మించినప్పుడు కొత్త అండర్ పాస్ నిర్మించకుండా పాత పశువుల దారిని విస్తరించారు. ఈ అండర్ పాస్ నిర్మాణం ఉన్న చోట రోడ్డు కొద్దిగా మలుపు ఉంటుంది. దీని వల్ల క్యాటిల్ అండర్ పాస్‌లో నీళ్ల నిలవడంతోపాటు ఇది 5 అడుగుల ఎత్తునే ఉండడంతో మనుషులు నిలబడి వెళ్లడానికి కూడా వీలు లేకుండా ఉంది. గత కొన్ని ఏళ్లగా గ్రామస్థులు గ్రామంలో రెండువైపుల రాకపోకలకు వీలుగా 12 అడుగల ఎత్తులో అండర్ పాస్ నిర్మించాలని కోరుతున్నారు. జాతీయ రహదారి అధికారులు ఇప్పటికైన స్పందించి గ్రామస్థులకు ఉపయోగకరమైన అండర్ పాస్ నిర్మించాలని కోరుతున్నారు.



తిమ్మనపాలెం వద్ద ఉన్న హైవే కింద మూసుకుపోయిన పశువుల నడకదారి



నీళ్లతో నిండి ఉన్న క్యాటిల్ అండర్ పాస్

కన్యకాపరమేశ్వరికి దుర్గాదేవి అలంకరణ



దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు

గిద్దలూరు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): శ్రావణమాస పూజలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం సందర్భంగా పట్టణంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారు భక్తులకు దుర్గాదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఈసందర్భంగా దాతలు అభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. దేవస్థాన కమిటీ అధ్యక్షుడు వాడకట్టు రంగసత్యనారాయణ, కార్యదర్శి తుమ్మలపెంట సత్యనారాయణ, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌పై కేంద్ర బృందం పరిశీలన

త్రిపురాంతకం, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా మండలంలో రెండో రోజు శుక్రవారం కేంద్ర బృందం సభ్యులు పర్యటించారు. మిరియంపల్లి గ్రామంలో పర్యటించిన సభ్యులు కె.వెంకటేష్ పారిశుధ్య పరిస్థితులు, తడి, పొడి చెత్త నిర్వహణ, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల తీరును పరిశీలించారు. పారిశుధ్య కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కలిగించారు. ఎంపీడీవో రాజ్‌కుమార్, మురళి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీకాంత్, ఖాజావలి, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.

రక్షణ ఏర్పాట్ల పరిశీలన



రైస్‌మిల్లును పరిశీలిస్తున్న తహసీల్దార్ ఆంజనేయరెడ్డి

గిద్దలూరు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): పరిశ్రమలలో రక్షణ ఏర్పాట్లు ఏ స్థాయిలో చేశారో అనే విషయంపై తహసీల్దార్ ఆంజనేయరెడ్డి ఆధ్వర్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్, వినియోగదారుల సంఘం నాయకుల సమక్షంలో తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని రైస్‌మిల్స్, వాటర్‌ప్లాంట్లు, రేషన్‌గోడౌన్, గ్యాస్ గోడౌన్, క్రాకర్‌షాపులను పరిశీలించారు. అగ్ని ప్రమాదాలు జరిగితే వెంటనే తీసుకోవలసిన నివారణ చర్యల గురించి, అందుకు తగ్గ ఏర్పాట్లు ఉన్నాయా, లేవా అని పరిశీలించారు. విద్యుత్‌బోర్డుల వద్ద, మెయిన్‌ల వద్ద విద్యుత్ కనెక్షన్లు లూజ్‌గా లేకుండా చూసుకోవాలన్నారు. వివిధ అంశాలపై పరిశ్రమ యజమానులకు అవగాహన కల్పించారు.

బాలికల విద్యతోనే సమాజాభివృద్ధి

- 35 ఏళ్ల నుంచి ఉచిత విద్యను అందించటం హర్షణీయం
- శ్రీకృష్ణ చాముండేశ్వరి మహర్షి
- విద్యార్థినులకు రూ.2 లక్షల విలువైన వస్తువుల బహూకరణ



పర్చూరులోని బాలికల పాఠశాల విద్యార్థినులకు విద్యా సామగ్రిని పంపిణీ చేస్తున్న చాముండేశ్వరి మహర్షి, దాతలు

పర్చూరు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : బాలికలకు విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని శ్రీ కృష్ణ సేవా సంస్థానం పీఠాధిపతి డాక్టర్ శ్రీ కృష్ణ చాముండేశ్వరి మహర్షి అన్నారు. శుక్రవారం పర్చూరులోని బాలికల పాఠశాల విద్యార్థినులకు దాతల సహకారంతో రూ.2లక్షల విలువైన స్కూల్ యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు, వాటర్ బాటిల్స్ ఇతర స్కూల్ సామగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పీఠాధిపతి మాట్లాడుతూ బాలికలు విద్యావంతులైతే కుటంబ వ్యవస్థ బలపడుతుందని, తద్వారా దేశం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామీణ బాలికలను విద్యావంతులను చేయాలన్న సంకల్పంతో క్రిష్ణంశెట్టి కనకయ్య పర్చూరులో ప్రాంతీయ విద్యాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పాఠశాలను ఏర్పాటు చేసి 35 సంవత్సరాల నుంచి దాతల సహకారంతో ఉచిత విద్యను అందించటం హర్షించదగ్గ విషయం అన్నారు. తొలుత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కనకయ్య కాంశ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ, కరస్పాండెంట్ క్రిష్ణంశెట్టి రమేష్ బాబు, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ) కొల్లా నరేంద్రకుమార్ పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలతో జీవితాలు నాశనం



బల్లికురవ జూనియర్ కళాశాలలో మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

బల్లికురవ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): మాదక ద్రవ్యాలను తీసుకోవడం వలన జీవితాలు నాశనం అవుతాయని ఎస్‌ఐ నాగరాజు పేర్కోన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాపట్ల జిల్లా కేంద్రం నుంచి వచ్చిన లీగల్ టీం సభ్యులతో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం గంజాయి, సిగరెట్ తాగడం వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు. అలానే జూదం అనేది పెద్దప్రమాదం అని తెలిపారు. కార్యక్రమంలో పలువురు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

మార్టూరు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కోలలపూడి గ్రామానికి చెందిన గాలి యుగంధర్(20) అనే యువకుడు మంగళగిరిలోని ఎయిమ్స్ లో చికిత్సపొందుతూ గురువారం మృతిచెందినట్లు యువకుని తండ్రి గాలి ప్రసన్న శుక్రవారం స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసుల కధనం మేరకు గాలి ప్రసన్న, అనిత దంపతులకు ఇద్దరు కుమారులు. వీరి రెండవ కుమారుడు యుగంధర్ ఇంటర్ పూర్తిచేశాడు. అయితే కొన్నిరోజుల నుండి కండరాల వ్యాధితో బాధపడుతున్నాడు. దీంతో తీవ్ర మనస్థాపంతో గత నెల 20న పొలంలో గొర్రెలను మేపుకోవడానికి వెళ్లి, అక్కడే గడిమందు తాగాడు. దీంతో ఆయన కుటుంబసభ్యులు చిలకలూరిపేట, గుంటూరులలోని ప్రవేటు ఆస్పత్రులలో చికిత్స చేయించారు. చివరకు గత నెల 24న మంగళగిరి ఎయిమ్స్‌లో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతిచెందారు. శుక్రవారం మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కేరళలో క్రైస్తవ నన్స్‌పై అక్రమ కేసులు ఎత్తివేయాలి

చీరాల, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): కేరళా రాష్ట్రంలో క్రైస్తవ నన్స్‌పై అ క్రమ కేసులు ఎత్తివేయాలని క్రిస్టియన్ జేఏసీ, ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ ప్రతినిధులు డిమాండ్ చేశారు. కేరళలో జరుగుతున్న వ్యవహారంపై శుక్రవారం చీరాల ముక్కోణం పార్కు వద్ద నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుష్టు వ్యాధిగ్రస్తులకు స్వచ్ఛందంగా సేవ చేస్తున్నవారిపై అక్రమ కేసులు బనాయించడం అన్యాయమన్నారు. వెంటనే న్యాయవిచారణ చేయించి కేసులు ఎత్తివేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు భాస్కరరావు, జగన్‌మోహనరావు, కాటి మార్కు, రవికుమార్ , భగత్‌సింగ్ పలు చర్చిల పాస్టర్‌లు, నన్స్ పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకించండి

- సీపీఎం నేత గంగయ్య



స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు వ్యతిరేకంగా పంగులూరులో ప్రచారం చేస్తున్న సీపీఎం నేత గంగయ్య

పంగులూరు, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): స్మార్ట్ మీటర్ల ఏర్పాటు చర్యను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని, విద్యుత్ వినియోగదారులను దోచుకునేందుకే స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు ప్రభుత్వం పూనుకుంటున్నదని సీపీఎం జిల్లా కార్యదర్శి గంగయ్య అన్నారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును అడ్డుకోవాలంటూ పంగులూరులో ఆ పార్టీ నేతలు గ్రామకమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రచార కార్యక్రమం చేపట్టారు. ప్రమాదకర స్మార్ట్‌మీటర్ల ఏర్పాటు ప్రక్రియను రద్దుచేయాలని కోరుతూ పంగులూరు ప్రధాన కూడలిలో కరపత్రాలను పంపిణీ చేశారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటుతో వినియోగదారులకు కలిగే నష్టాలను వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు తలపనేని రామారావు, ఆదుంసాహెబ్, తలపనేని సుబ్బారావు, తానికొండ సుధాకర్, ఏలియా పాల్గొన్నారు.

రైతుసేవా కేంద్రాలలో ప్రత్యక్ష ప్రసారాలు

పంగులూరు, ఆగష్టు 1(ఆంధ్రజ్యోతి): నేడు దర్శి నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించే అన్నదాత సుఖీభవ ప్రారంభ కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాలు మండలంలోని రైతు సేవాకేంద్రాల వద్ద ఏర్పాటు చేస్తున్నట్లు ఏవో సుబ్బారెడ్డి తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు రైతులందరూ అందుబాటులో ఉన్న కేంద్రాల వద్దకు చేరుకుని కార్యక్రమాన్ని తిలకించాలని కోరారు.

నీటి తొట్లున్నా నిరుపయోగమే


- పలుచోట్ల పేరుకుపోయిన పాచి



కంభంలో పాచిపట్టిన పశువులు తాగే నీటి తొట్టి

కంభం, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): కంభం పట్టణంలో పశువుల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసిన నీటితొట్లు నిరుపయోగంగా మారడమేకాక పలు తొట్లలో పాచి పేరుకుపోయింది. మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద మండలంలో 100 పైగా నీటి తొట్లను నిర్మించారు. ప్రారంభంలో పశువుల దాహార్తిని తీర్చేందుకు వాటిని ఉపయోగించినా తరువాత వాటి ఆలనపాలన పట్టించుకోక పోవడం, తొట్లను శుభ్రం చేయడం, నీరు పట్టడం చేయకపోవడంతో తొట్లన్నీ పాచిపట్టి నీచువాసన వస్తున్నది. దీనితో తొట్లలో నీరు తాగేందుకు పశువులు రావడం లేదు. ప్రస్తుతం ఎండలకు, తీవ్ర వర్షాభావం పరిస్థితుల వలన మేతకు వచ్చిన పశువులు తిరిగి ఇళ్లకు వెళ్లే వరకు నీరు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నీటితొట్లను శుభ్రం చేసి నీటిని పట్టి పశువుల దాహార్తి తీర్చాల్సిందిగా పశుపోషకులు కోరుతున్నారు.

సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి



ప్రసంగిస్తున్న సీఐటీయూ నాయకులు ఆవులయ్య

గిద్దలూరు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి టి.ఆవులయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. స్థానిక కార్యాలయంలో ఆటో వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది. సమావేశంలో ఆవులయ్య మాట్లాడుతూ వ్యవసాయం దెబ్బతినడంతో నిరుద్యోగ వ్యవస్థ పెరుగుతున్నదని, చదువుకున్న యువత కూడా పనులు లేక తమ కుటుంబాలను పోషించుకునేందుకు ఎక్కువగా ఆటో కార్మికులుగా మారుతున్నారని పేర్కొన్నారు. తక్కువ డౌన్ పేమెంట్ కట్టి ఆటో తెచ్చుకుని కంతులు కట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. దీనికితోడు వివిధ రకాల ట్యాక్స్‌లు, ఇన్సూరెన్స్‌లు, జరిమానాలు ఆటోకార్మికులను ఆర్థికసంక్షోభంలోకి నెడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. భవన కార్మికుల లాగానే ఆటో కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 5వ తేదిన జరగనున్న ఆటో వర్కర్స్ యూనియన్ సదస్సులో ఆటో కార్మికులందరూ పాల్గొనాలని కోరారు. సమావేశంలో ఆటో కార్మికుల సంఘం నాయకులు ఉస్మాన్ పాల్గొన్నారు.

తింటేే తిప్పలే !

- బిర్యానీలో హానికర రంగులు, నిల్వ మాంసంతో తయారీ
- నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలిస్తున్న హోటళ్లు
- డబ్బులు ఇచ్చి జబ్బులను కొంటున్న భోజనప్రియులు
- వందల్లో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు.. రిజిస్టర్ సంఖ్య స్వల్పమే
- నిబంధనల ఊసే కరువు.. పత్తాలేని ఫుడ్ సేఫ్టీ విభాగం



(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

ఒకప్పుడు బిర్యానీ అంటే నగరాలు, పెద్దపెద్ద పట్టణాలకే పరిమితం. ప్రస్తుతం బిర్యానీ సెంటర్లు మండల కేంద్రాల నుంచి ఓ మోస్తరు పెద్ద గ్రామాలకూ విస్తరించాయి. బిర్యానీ అంటే చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా భుజించడానికి ఇష్ట పడతారు. ఇదే అవకాశంగా తక్కువ ధర అంటూ కూల్‌డ్రింక్ ఉచితం అంటూ రకరకాల ఆఫర్లతో ఆహార ప్రియులను ఆకర్షిస్తూ బిర్యానీ సెంటర్లను విస్తరిస్తున్నారు. జిల్లా కేంద్రాలైన గుంటూరు, బాపట్ల, నరసరావుపేటలతో పాటు మున్సిపల్ పట్టణాల్లో కరోనా అనంతరం వందల సంఖ్యలో బిర్యానీ సెంటర్లు వెలిశాయంటే వాటికి ఉన్న డిమాండ్ అర్థమవుతోంది. అందరికీ అందుబాటు ధరలో లభ్యమవుతోన్న బిర్యానీలో నాణ్యత ఎంత అంటే ఎవరూ చెప్పలేరు. లాభార్జనే ధ్యేయంగా కాసుల వేట సాగిస్తున్న నిర్వాహకులు ప్రజల ఆరోగ్యాలను పణంగా పెడుతున్నారు. కనులకు ఇంపుగా ఉండడం కోసమో, కృత్రిమ రుచుల కోసమో బిర్యానీతో పాటు ఇతర మాంసాహార వంటకాలలో విపరీతంగా ప్రమాదకరమైన రంగులు కలుపుతున్నారు. వీటిని కలపడం వల్ల ఆరోగ్యానికి హానికరమైన రసాయనాలను వినియోగదారులు కొని మరీ తింటున్నారు. వాడిన నూనెనే తిరిగి వాడడం మొదలుకుని, అపరిమితంగా ఫుడ్ కలర్ వాడడం వల్ల ప్రజల ఆరోగ్యాలకు ఎన్నో అనర్థాలు వాటిల్లుతున్నాయి. నాణ్యత విషయంలో తోపుడుబండ్ల దగ్గర నుంచి కాస్ట్లీ రెస్టారెంట్ల వరకు అదే దారి. పెద్ద రెస్టారెంట్ల వైపు కన్నెత్తి చూడని అధికారులు, రోడ్డు పక్కన వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులను లక్ష్యంగా చేసుకుని తూతూమంత్రంగా తనిఖీలు చేపడుతున్నారన్న విమర్శలున్నాయి

డబ్బులు ఇచ్చి మరీ రోగాలకు ఆహ్వానం

రెస్టారెంట్లు మొదలుకుని రోడ్డు పక్కన హోటళ్ల వరకు జిల్లా వ్యాప్తంగా వేలల్లో ఉన్నాయి. ఇందులో అధికారికంగా రిజిష్టర్ అయినవి 20 శాతంలోపే. వీటిలో పెద్ద చిన్నా అన్న తేడా లేకుండా చాలావరకు హోటళ్ల, ఫుడ్, బిర్యానీ సెంటర్లలో ఆహార భద్రత నిబంధనలను పాటించే వారే లేరు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలల్లో రోజువారీ ఓపీల్లో దాదాపు 14 శాతం ఫుడ్‌పాయిజన్ సమస్యగానే నమోదవడం కల్తీ తీవ్రతకు అద్దం పడుతోంది. గ్యాస్ట్రో ఎంట్రాలజీ కేసులు కూడా పెద్దఎత్తు వస్తున్నాయి. నాణ్యత లేని ఆహార పదార్థాలతో గుండె, నరాలు, ఎముకల సమస్యలు తలెత్తడంతో పాటు చర్మ సంబంధిత వ్యాధులు వస్తున్నాయని వైద్యులు గుర్తించారు. కృత్రిమ రంగులు కలిపిన ఆహార పదార్థాలతో క్యాన్సర్ పొంచి ఉంది. పదార్థాల్లో కలిపే కెమికల్స్ వల్ల మహిళల్లో రుతుసంబంధమైన ఇబ్బందులు తలెత్తుతున్నాయని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. వేడివేడి ఆహార పదార్థాలను ప్లాస్టిక్ కవర్లు, బకెట్లు, డబ్బాల్లో ప్యాక్ చేస్తుండటం వల్ల కూడా క్యాన్సర్ కారక పదార్థాలు కొని మరీ తింటున్నారు.

నిబంధనల ఊసే లేదు...

ఆహార పదార్థాల్లో కల్తీని నివారించడానికి ఏర్పాటు చేసిన ఆహార భద్రత, ప్రమాణాల చట్టం అమలు గురించి ఆలోచించే వారే లేరు. నిత్యం తనఖీలు చేపట్టి నిబంధనలు అమలవుతున్నాయో పరిశీలించి కల్తీలను అరికట్టేలా కఠిన చర్యలు తీసుకోవాల్సిన ఫుడ్ సేఫ్టీ అధికారులు బాధ్యతను విస్మరిస్తున్నారు. ఆహార భద్రతా చట్టం ప్రకారం 19 నిబంధనలు పాటించాలి. కానీ ఏ హోటల్, ఫుడ్‌సెంటర్‌లో వీటి జాడే కనబడదు. కల్తీ, కలుషిత, విష తుల్య ఆహార పదార్థాలను అడ్డుకోవాలన్న ఆలోచన ఆయా శాఖాధికారుల్లో లోపించింది. ఆహార పదార్థాలను నిత్యం పరిశీలిస్తూ కఠిన చర్యలకు ఉపక్రమించాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. ఆయా హోటళ్లలో వినియోగించే రంగుల డబ్బాలు, టేస్టింగ్ సాల్ట్ ప్యాకెట్లు బహిరంగంగానే దర్శనమిస్తున్నా అధికారులకు అవి కనబడడం లేదు. పెద్దఎత్తున బిర్యానీ హోటళ్లు వెలసి, రకరకాల ఆఫర్లు, కల్తీరంగులతో వినియోగదారులను ఆకర్షిస్తుంటే ఈ కల్తీదందా ఏదీ సదరు విభాగానికి కనబడకపోవడం మరింతగా విస్మయపరిచేదిలా ఉంది. పెద్ద సంఖ్యలో ఉన్నారు.

అవీ..ఇవీ..

పాలిటెక్నిక్‌లో ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్లు

అద్దంకిటౌన్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): అద్దంకిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరం ప్రవేశానికి సంబంధించి మిగిలి ఉన్న ఖాళీలకు ఈ నెల 5 తేదీన స్పాట్ అడ్మిషన్లు జరుగుతాయని కళాశాల ప్రిన్సిపాల్ వంకాయలపాటి లాజరస్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు దశల పాలిటెక్నిక్ అడ్మిషన్లు కౌన్సిలింగ్ అనంతరం అద్దంకిలోని కళాశాల నందు డీఈసీఈ, డీసీఎంఈ కోర్సులలో మిగిలి ఉన్న ఖాళీలకు ఈ నెల 5వతేదీన 10 గంటలకు కళాశాల నందు స్పాట్ అడ్మిషన్లు జరుగుతాయన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు పూర్తి చేసిన దరఖాస్తు పాటు మార్కుల లిస్టు, టీసీ, స్టడీ సర్టిఫికేట్, ఆధార్ కార్డు జిరాక్స్ కుల ధ్రువీకరణపత్రం జతపరచాలన్నారు. ఫీజు 6 వేలు చెల్లించాలన్నారు. పూర్తి వివరాలకు కళాశాల ప్రిన్సిపాల్‌ను, జి.రాజ్‌కుమార్ 7989766399ను సంప్రదించాలన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

అద్దంకిటౌన్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): అద్దంకి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కమిటి సమావేశం శుక్రవారం స్థానిక సుందరయ్య భవనంలో నిర్వహించారు. ఈ సమావేశంలో యూనియన్ నూతన కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా పి.ఆదాం, ప్రధాన కార్యదర్శిగా ఉసురుపాటి శామ్యూల్, ఉపాధ్యక్షుడిగా గాలి బీష్మా, సహాయ కార్యదర్శిగా జ్యోతి రాఘవయ్య, కోశాధికారిగా జ్యోతి వెంకట్రావుతో పాటు మరో 12 మందిని కమిటి సభ్యులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి పరిశీలకులుగా సీఐటీయూ జిల్లా సీహెచ్ మజుందార్, తంగారాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. కార్మికుల సమస్యలపై ఐక్యంగా పోరాడితే విజయం సాధించవచ్చని తెలిపారు.

విద్యారంగ సమస్యల పరిష్కారంలో ఎస్‌టీఎఫ్ఐ అగ్రస్థానం



జెండాను ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

అద్దంకిటౌన్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయిలో విద్యారంగం సమస్యలు పరిష్కారంలో ఎస్‌టీఎఫ్ఐ అగ్రస్థానంలో ఉందని యూటీఎఫ్ మండల కార్యదర్శి బి.పూర్ణచంద్రరావు అన్నారు. స్టేట్ టీచర్స్ ఫెడరేషన్ జాతీయ మహాసభల సందర్భంగా శుక్రవారం స్థానిక యూటీఎఫ్ కార్యాలయం వద్ద జండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ అధ్యక్షుడు ఈ.రామారావు, సీనియర్ నాయకులు సోమేపల్లి హనుమంతరావు, జె.బాబురావు, రాజశేఖర్, కృష్ణారావు, ప్రతాప్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హాయర్ బస్‌డ్రైవర్ల నిరసన



నిరసన చేపట్టిన హాయర్ బస్ డ్రైవర్లు

చీరాల, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : ప్రస్తుతం కొనసాగుతున్న ఆన్ కాల్ డ్రైవర్స్ రిక్రూట్‌మెంట్ విధానంలో హాయర్ బస్ డ్రైవర్లకు ప్రాధాన్యత కల్పించాలని ఏపీఎస్ ఆర్టీసీ హాయర్‌బస్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ)ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా శుక్రవారం ఆర్టీసీ డిపోలో నిరసన కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ శుక్రవారం డిపో నిర్వహణ లోపంతో శుక్రవారం కేవలం 32 ప్రభుత్వ బస్‌లు మాత్రమే నడిచినట్లు వివరించారు. మిగిలిన 42 హాయర్ సర్వీసులు సేవలు నిలిచినట్లు చెప్పారు. సమస్యలు పరిష్కరించాలని లేకుంటే పోరాటాలు ఉధృతం చేస్తామని వివరించారు. కార్యక్రమంలో నాయకులు ఎం.వసంతరావు, తదితర డ్రైవర్లు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్

- స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ లవన్న
- పండుగ వాతావరణంలో కొత్త పెన్షన్‌ల పంపిణీ

పర్చూరు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం పింఛన్ అందజేసి వారికి ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ లవన్న అన్నారు. శుక్రవారం మండలంలో కొత్తగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఉదయం నుంచే అధికారులు, పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో కార్యక్రమం చేపట్టారు. పర్చూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని డయాలసిస్ పేషెంట్లకు స్వయంగా పింఛన్ నగదు అందజేశారు. కొత్తగా వితంతు, డయాలసిస్ పెన్షన్లతోపాటు, మండలంలో పాతవి 8,224 పింఛన్లు ఉన్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఈవోఆర్‌డీ కొసనా సత్యనారాయణ, ఆయా గ్రామ పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



చినగంజాంలో పెన్షన్లు పంపిణీ చేస్తున్న డ్వామా విజయలక్ష్మి

చినగంజాం : మండల పరిధిలోని గ్రామాల్లో స్పౌజ్ పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం టీడీపీ నాయకులు పండుగలా నిర్వహించారు. చినగంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని సోపిరాల గ్రామంలో నూతనంగా మంజూరైన స్పౌజ్ పింఛన్ల పంపిణీలో పర్చూరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి డ్వామా పీడీ విజయలక్ష్మి, టీడీపీ మండల నాయకులతో కలిసి పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో ఆమె ఇంటింటికి వెళ్లి మహిళలకు నూతనంగా మంజూరైన పింఛన్‌తో పాటు స్వీట్లును పంపిణీ చేశారు. అర్హులైన ప్రతిఒక్కరికీ కూటమి ప్రభుత్వం పింఛన్ అందజేస్తు న్నట్లు తెలిపారు. మండలంలో 94.11 శాతం పింఛన్ల పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు పొద వీరయ్య, ఇన్‌చార్జ్ ఎంపీడీవో సీ.హెచ్.పూర్ణచంద్రరావు, గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ లు రాయని ఆత్మారావు, చెరుకూరి రాఘవయ్య, గ్రామ కార్యదర్శి అంజయ్య, టీడీపీ నాయకులు అబ్దుల్ కలాంఅజాద్, టీ.జయరావు, సందు శ్రీనివాసరావు, బెల్లంకొండ రమేష్‌బాబు, నరహరి శ్రీనివాసరావు, షేక్.హుస్సేన్‌భాష, గంటా వెంకటనారాయణ, పల్లపోలు లక్ష్మీనారాయణ, జి.నరసింహారావు, షేక్ జిలాని, బడుగు సామేలు తదితరులు పాల్గొన్నారు.

సంతమాగులూరు : రెండు వందల రూపాయల పింఛన్ నుండి రూ.4 వేలు పెంచిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని సంతమాగులూరు ఏఎంసీ చైర్మన్ తేలప్రోలు రమేష్ తెలిపారు. శుక్రవారం మండలంలోని కొప్పరం, సజ్జాపురం, కొమ్మలపాడు, తదితర గ్రామాల్లో స్పౌజ్ పెన్షన్లను ఆయన ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ప్రజలకు ఏడాదికి కొంత మొత్తాన్ని పెంచి ప్రజలను మోసం చేసిందన్నారు. మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద 8236 మంది లబ్ధిదారులు పింఛన్ పొందుతున్నారన్నారు. ఆగస్టు 1వ తేదీ నాటికి 7786 మందికి పింఛన్లు అందజేశామన్నారు. స్పౌజ్ పెన్షన్లు 157 మందికి అందజేశామన్నారు. కార్యక్రమం లో ఎంపీడీవో జ్యోతిర్మయి, పంచాయతీ కార్యదర్శి కోవూరి పున్నారావు, నాయకులు చేవూరి వాసురెడ్డి, పాల శ్రీను, సయ్యద్ సుభాని, షేక్ మస్తాన్‌వలి, నెంబర్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు.



డయాలసిస్ పేషెంట్‌కి పెన్షన్ అందజేస్తున్న డిప్యూటీ కలెక్టర్ లవన్న

ఘనంగా దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థాన వార్షికోత్సవం

మార్టూరు,ఆగస్టు1(ఆంధ్రజ్యోతి):జాతీయ రహదారి వెంబడి మార్టూరు గ్రామ సమీపంలోని శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం 17వ వార్షికోత్సవం శుక్రవారం భక్తులు ఘనంగా నిర్వహించారు. శ్రావణ శుక్రవారం కావడంతో మహిళలు విశేషంగా దేవస్థానానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా దుర్గమ్మ విగ్రహానికి అర్చకులు ప్రత్యేక అలంకరణ చేశారు. అదేవిధంగా మల్లేశ్వరస్వామి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేకంగా అలంక రించారు. మల్లేశ్వరస్వామి దగ్గర అర్చకులు మృత్యుంజయశాస్త్రి, అమ్మ వారి దగ్గర అర్చకులు సురేష్‌లు భక్తులకు పూజాకార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు కొబ్బరికాయలు కొట్టి, తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. అమ్మ వారికి కొంతమంది భక్తులు చీరసారె ను సమర్పించుకున్నారు. మార్టూరు గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్స్ వెల్ ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పత్తిపాటి సురేష్, పరిశ్రమ యజమానులు తేలప్రోలు శ్రీనివాసరావు, చల్లగుండ్ల కృష్ణ తదితరులు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు పొంగలి, పులిహోరను నిర్వాహకులు కొర్రపాటి నారాయణ దంపతులు పంపిణీ చేశారు.



మహాలక్ష్మమ్మ అలంకరణ

వేటపాలెం(చీరాల) : శ్రావణ మాసం రెండో శుక్రవారాన్ని భక్తులు విశేషంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేటపాలెం మండల పరిధిలోని అనుమోలుపేటలో వేంచేసిన శ్రీమహాలక్ష్మమ్మ చెట్టు మందిరం వద్ద భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. అమ్మవారిని వివిధ రకాల పూలతో అలంకరించి పూలంకి సేవ చేశారు. అలాగే సామూహిక సహస్ర నామాలతో అభిషేకం చేశారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళ భక్తులు పాల్గొన్నారు.



దుర్గమ్మకు పూజలు చేస్తున్న మహిళలు

యువతలో సామాజిక సేవాస్ఫూర్తిని పెంపొందించాలి

రోటరీ క్లబ్ సమావేశంలో డాక్టర్ గరటయ్య

పంగులూరు, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): రోటరీక్లబ్ చేపట్టే సామాజిక సేవా కార్యక్రమాలలో యువత భాగస్వామ్యం కావాలని మాజీ శాసనసభ్యులు డాక్టర్ బాచిన చెంచు గరటయ్య సూచించారు. రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం శుక్రవారం పంగులూరులో నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ వీరనారాయణ, కార్యదర్శిగా విశ్రాంత ఆర్మీ సైంటిస్ట్ రాయిణి రామారావు, కోశాధికారిగా షేక్ కాలేషావలి ప్రమాణస్వీకారం చేశారు. క్లబ్ అడ్మినిస్ట్రేషన్ చైర్మన్ రత్నప్రభాకర్ అధ్యక్ష, కార్యదర్శులకు కాలర్, చార్టర్‌ను అందచేసి అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో డాక్టర్ గరటయ్య మాట్లాడుతూ అంతర్జాతీయంగా రెండు వందల దేశాలలో విస్తరించి ప్రపంచ వ్యాపితంగా విశిష్ట సేవలు అందిస్తున్న రోటరీ క్లబ్ పర్యావరణం, సేంద్రీయ వ్యవ సాయం, ప్లాస్టిక్ రహిత కార్యక్రమాలపై దృష్టిసారించాలని సూచించారు. 3150 మాజీ గవర్నర్ రత్నప్రభాకర్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో రూ.25 వేల కోట్లు వెచ్చించి, ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకారంతో పోలియో వ్యాధి నిర్మూలనకు కృషిచేసిందన్నారు. శంకర్ కంటి వైద్యశాల సంయుక్త భాగస్వామ్యంతో వేలాదిమందికి కంటి శస్త్రచికిత్సలు విజయవంతంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. నెల నెల ఉచిత వైద్యశిబిరాలు నిర్వహణ, పర్యావరణం, పాఠశాలల విద్యార్థులలో సామాజిక అంశాలపై అవగాహన, క్రీడాకార్యక్రమాలు, మౌలిక వసతుల కల్పనకు క్లబ్ సభ్యుల సహకారంతో కృషిచేస్తామని అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ వీరనారాయణ, రాయిణి రామారావు అన్నారు. కార్యక్రమంలో రొటేరియన్ డాక్టర్ చిలుకూరి శ్రీరామ్మూర్తి, అసిస్టెంట్ గవర్నర్ నాగభైరు శ్రీనివాసరావు, కొల్లా సింగారావు, జడ్పీటీసీ మాజీ సభ్యులు బాచిన చెంచుప్రసాద్, మెడికల్ క్యాంప్ ఇన్‌చార్జ్ చిలుకూరి వీరరాఘవయ్య, గరిమిడి జగన్మోహన్, బీవీ.రామారావు, గుర్రం ఆంజనేయులు, రావూరి రంగారావు, కరణం హనుమంతరావు, పోతిన ప్రసాద్, పెంట్యాల జగదీశ్వర్, సీతా రామయ్య, సుబ్బారావు, ఇంకొల్లు, సింగరకొండ, మార్టూరు, పర్చూరు, చిలకలూరిపేట క్లబ్ ప్రతినిధులతో పాటు స్థానిక క్లబ్ ప్రతినిదులు పాల్గొన్నారు.



ప్రమాణస్వీకారోత్సవ సభలో మాట్లాడుతున్న గరటయ్య

సచివాలయాలలో ఉద్యోగులు అందుబాటులో లేకుంటే చర్యలు

ఇన్‌చార్జి ఎంపీడీవో పాండురంగస్వామి

బల్లికురవ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): గ్రామ సచివాలయాలలో ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో లేకుంటే చర్యలు తప్పవు అని ఇన్‌చార్జ్ ఎంపీడీవో జి.పాండురంగస్వామి హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని గుంటుపల్లి గ్రామ సచివాలయాన్ని అయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాయలంలో విధులలో ఒక్కరే అందుబాటులో ఉండటంతో అయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం మాత్రమే విధులకు వచ్చి సాయంత్రం లేకపోవటం ఎమిటని అందుబాలుఒ లేని వారికి నోటీస్‌లు జారీ చేసి జీతం నిలిపి వేస్తామని ఈసందర్భంగా అయన తెలిపారు. ప్రజలతో సఖ్యతగా ఉండాలని వివిధ పనులపై వచ్చే వారితో ఆ గౌరవంగా మాట్లాడ వద్దు అని అయన సూచించారు. ఈసందర్భంగా సచివాలయంలో రికార్డులను పరిశీలించి విధులలో లేని వారికి ఆప్‌సెంట్ వేశారు.

ప్రజాసానుభూతికై జగన్‌రెడ్డి పాకులాట

- ఎమ్మెల్యే కొండయ్య



పింఛన్ లబ్దిదారులతో ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : 'జగన్ లిక్కర్ స్కాం వ్యవహారం జనాల్లోకి చేరింది. త్వరలో జైలుకు వెళ్లడం ఖాయం. సానుభూతి పొందేందుకు పరామర్శ అంశం తెరపైకి తెచ్చి తప్పుడు స్టేట్‌మెంట్‌లు ఇస్తున్నాడు.' అని ఎమ్మెల్యే కొండయ్య చెప్పారు. ప్రభుత్వ సామాజిక పింఛన్ల పంపిణీని శుక్రవారం నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దాదాపుగా ఇంట్లో పెద్దదిక్కును కోల్పోయి నిరాశ్రయులుగా మిగిలిన మహిళ తల్లులు ఆర్థికంగా వెనుకబడి ఉన్నట్లు వివరించారు. ఈక్రమంలో కూటమి ప్రభుత్వం వారిని గుర్తించి పింఛన్లు అందిజేస్తున్నట్లు చెప్పారు. జగన్ ప్రభుత్వంలో 'దోచుకో..దాచుకో' అన్నచందంగా పాలన సాగిందే తప్పా, ఆపదలో ఉన్న నిరుపేదలకు చేసింది గుండు సున్నా అని వివరించారు.అనంతరం తీరంలోని ఓ రిస్టార్‌లో పీ4పై వ్యాపారవర్గాల ప్రముఖులతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీడీవోలు శివన్నారాయణ, రాజేష్‌బాబు, యువ నాయకులు గౌరీ అమర్నాధ్, టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వితంతు ఫించన్లు మంజూరు

పంగులూరు : మండలంలోని 14 సచివాలయాల పరిధిలో శుక్రవారం నూతనంగా మంజూరైన 172 వితంతు ఫించన్లు పంపిణీ చేశారు. అలవలపాడు 12, బూదవాడ 11, బైటమంజులూరు 17, చందలూరు 21, కేవీ.పాలెం 19, కొండమంజులూరు 12, కొండమూరు 5, కోటపాడు 9, ముప్పవరం 13, పంగులూరు 14, పంగులూరు2- 7, రామకూరు 16, రేణంగివరం 5, తూర్పు కొప్పెరపాడు 17 వితంతు ఫించన్లు మంజూరయ్యాయి. ఈ పంపిణీ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రావూరి రమేష్, కుక్కపల్లి ఏడుకొండలు, మస్తాన్‌వలి, కోమటి ప్రసాద్, కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, వరపర్ల సుబ్బారావు, చౌదరిబాబు, గరిమిడి జగన్, జక్రయ్య, చిలుకూరి నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. మండలంలో శుక్రవారం 93 శాతం ఫించన్ల పంపిణీ చేశారు. సామాజిక ఫిచన్లు 7,868 కాగా 7250 మందికి ఫించన్లు పంపిణీ చేశారు.

177 కొత్త వితంతు పించన్లు మంజురు

బల్లికురవ : మండలంలోని పలు గ్రామాలలో అర్హులైన 177 మందికి వితంతు పించన్లు నూతనంగా మంజురయ్యాయని ఇన్‌చార్జ్ ఎంపీడీవో జి.పాండురంగస్వామి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని నక్కబొక్కలపాడు గ్రామంలో పింఛన్ల పంపిణీని ఇన్‌చార్జ్ ఎంపీడీవో పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో పింఛన్లను సకాలంలో అందిస్తున్నట్లు తెలిపారు. అన్ని గ్రామాలలో 95 శాతం మేర పించన్ల పంపిణీ పూర్తయ్యిందన్నారు.

చెప్పిన సంక్షేమ పథకాలన్ని అమలు

అద్దంకిటౌన్ : కూటమి ప్రభుత్వం చెప్పిన విధంగా సంక్షేమ పథకాలు అన్ని అమలు చేస్తుంటే దానిని జీర్ణించుకోలేని వైసీపీ నాయకులు ప్రభుత్వంపై విష ప్రచారాలు చేస్తున్నారని టీడీపీ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు నాగినేని రామకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాలల్లో నూతనంగా మంజూరైన పింఛన్లను గ్రామ సర్పంచ్‌లు, అధికారులు, టీడీపీ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు మండలంలోని ధేనువకొండ గ్రామంలో గ్రామ సర్పంచ్ తుపాకుల పద్మ, నాగినేని రామకృష్ణ, గ్రామ టీడీపీ నాయకులు కలిసి లబ్ధిదారులకు పంపిణి చేశారు. మండలంలో చక్రాయపాలెం గ్రామంలో డిప్యూటి ఎంపీడీవో ఆర్‌వీఎస్ ప్రసాదరావు, గ్రామ టీడీపీ నాయకులతో కలిసి లబ్ధిదారులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ మండలంలో వితంతు పింఛన్‌లు కొత్తగా 145 మంజురయ్యాయని, వాటిని శుక్రవారం లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపారు.



ధేనువకొండలో పింఛన్ అందజేస్తున్న నేతలు



ప్రత్యేక అవసరాల నిర్ధారణ శిబిరం

పేరాల(చీరాల), ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : పేరాల ఏఆర్ఎం ఉన్నత పాఠశాలలో వచ్చే సోమవారం ప్రత్యేక అవసరాలున్న చిన్నారులకు ఉప కరణాల నిర్ధారణ శిబిరం నిర్వహిస్తున్నట్లు అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమగ్రశిక్ష, కృత్రిమ అవయవాల తయారీ కేంద్రం సంయుక్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో 0 నుండి 18 సంవత్సరముల చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు తెలిపారు.

చిన్నారుల్లో రోగ నిరోధకశక్తి పెంచేందుకు కృషి

చీరాల, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : చిన్నా రుల్లో రోగనిరోధక శక్తి పెంచేందుకు దోహద పడే అంశాలను అంగన్ వాడీ తల్లులకు సూచిం చాలని సీడీపీవో ఝాన్సీ అన్నారు. శుక్ర వారం పట్టణంలోని థామస్‌పేట అంగన్ వాడీ కేంద్రంలో ఐడీసీ డీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలే శ్రేష్ఠ మని, తద్వారా బిడ్డల్లో పోషక విలువలు పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ గ్లోరీ తబిత, టీచర్లు ఎలిజబెత్ రేఖ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీడీపీవో ఝాన్సీ

ప్యాప్టో ఆధ్వర్యంలో నేడు ధర్నా

మార్టూరు,ఆగస్టు1(ఆంధ్రజ్యోతి):జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద శనివారం ఉదయం ప్యాప్టో ఆధ్వర్యంలో జరగనున్న ధర్నా కార్యక్రమానికి ఉపాధ్యాయులు అందరూ హాజరుకావాలని స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, ప్యాప్టో రాష్ట్ర కోశాధికారి చింతల సుబ్బారావు శుక్రవారం ఒ క ప్రకటనలో కోరారు.

ఎన్‌సీసీతో ఉత్తమ క్రమశిక్షణ

పందిళ్లపల్లి (చీరాల), ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థి దశలో ఎన్‌సీసీ అభ్యసించడం వలన క్రమశిక్షణతో మెలుగుతారని, లక్ష్యాలపై గురి పెరుగుతుందని పందిళ్లపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయినీ తలమల దీప్తి అన్నారు. పాఠశాలలో ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు రెండేళ్లుగా ఎన్‌సీసీలో శిక్షణ పొంది శుక్రవారం ఏ సర్టిఫికేట్ అందుకున్నారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు వారిని అభినందించారు.



ధ్రువపత్రాలతో ఎన్‌సీసీ విద్యార్థులు

4న పేరాలలో దివ్యాంగులకు వైద్యశిబిరం

చినగంజాం, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి) : పేరాల ఏఆర్ఎం హైస్కూల్ నందు బాపట్ల జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఈ నెల 4న దివ్యాంగులకు ప్రత్యేక వైద్య నిపుణులతో వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఎంఈవో బి.అజయ్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, ఎయిడెడ్ పాఠశాలలోని 18 సంవత్సరాల లోపు వయస్సు గల వివిధ రకాల వినికిడి, దృష్టి లోపం, శారీరక వైకల్యం, ఆటిజం, పుట్టుకతో వచ్చే పక్షవాతం తదితర సమస్యలు కలిగిన విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన ఉపకరణాలు అందిస్తామన్నారు. వైద్య శిబిరానికి హాజరయ్యే వారు తమ ఆధార్‌కార్డు, సదరం సర్టిఫికేట్, రేషన్‌కార్డుల జిరాక్స్ కాపీలు, రెండు పాస్‌పోర్టుసైజ్ ఫోటోలు తీసుకొని వెళ్లాలన్నారు. పూర్తి వివరాలకు చినగంజాం భవిత కేంద్రంలోని ఉపాధ్యాయులు టి.బాలకృష్ణ, డి.నాగార్జున, 9866497809 సెల్ నెంబర్‌ను సంప్రదించాలన్నారు. ఈ సదావకాశాన్ని మండల పరిధిలోని ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తల్లి పాలు బిడ్డకు అందించాలి

యద్దనపూడి,(మార్టూరు)ఆగస్టు1(ఆంధ్రజ్యోతి): తల్లిపాలు బిడ్డకు అందించడం ద్వారా, తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని అంగనవాడీ సూపర్‌వైజరు సుజాత అన్నారు. శుక్రవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా యద్దనపూడి మండలంలోని పోలూరు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తల్లిపాలు విశిష్టతను తల్లులకు ఆమె వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు సీహెచ్ జ్యోత్స్న వి.సురేంద్రదేవి, గేరా సౌభాగ్యవతి తదితరులు పాల్గొన్నారు.